

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 451 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 1 ఆగస్టు 2025 | వెల : 4/-


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

# ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాల్సిందే




- తెలంగాణ 'ఫిరాయింపుల' కేసులో కీలక తీర్పు వెల్లడించిన సుప్రీం కోర్టు
- తెలంగాణ స్పీకర్‌కు కాలపరిమితి విధించిన సుప్రీం కోర్టు
- తీర్పు వెలువడిన మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టీకరణ
- ఆలస్యం చేసే ఎత్తుగడలు మంచివి కావన్న సీజేఐ బీఆర్ గవాయ్
- తెలంగాణ హైకోర్టు తీర్పు కొట్టివేత
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలు
- న్యాయస్థానమే వేటు వేయాలన్న పాడి కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి తిరస్కరణ

న్యూఢిల్లీ

తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెల్లడించింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాల్సిందేనని తెలంగాణ స్పీకర్‌ను ఆదేశించింది. గతంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. అలాగే.. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి(మూడు నెలలు) విధిస్తున్నట్లు పేర్కొంది. ఏళ్ల తరబడి ఫిరాయింపు ఎమ్మెల్యేల పిటిషన్లు పెండింగ్‌లో ఉంచడం సరికాదన్న భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్.. ఆ పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాల్సిందే అని తీర్పు వెల్లడించారు. అదే సమయంలో న్యాయస్థానమే వేటు వేయాలని పిటిషనర్లు చేసిన విజ్ఞప్తిని - మిగతా3లో





## కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్ట్

- లీగల్ ఒపీనియన్ వచ్చాకే అసెంబ్లీకి..!
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డికి సమాచారం ఇచ్చిన సీఎస్ రామకృష్ణారావు...
- ఈ తుది నివేదికను లాకర్‌లో పెట్టారు.
- ఈ తుది నివేదికపై ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, సీఎస్ రామకృష్ణారావులు కీలక అధికారులతో భేటీ
- కేబినెట్‌లో చర్చించే ముందు షీల్డ్ కవర్ ఓపెన్ చేయనుంది ప్రభుత్వం
- ఈ నివేదికను కేబినెట్‌లో చర్చించిన తర్వాత లీగల్ ఒపీనియన్‌కు



## దేశ ప్రయోజనాలే ముఖ్యం

- ట్రంప్ టారిఫ్ ప్రకటనపై పియూష్ గోయల్
- ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది
- భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం
- "భారత్ మా మిత్ర దేశమే
- కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు



## వామ్మో.. ఇది విధ్వంసమే

- ట్రంప్ టారిఫ్‌పై శశిథరూర్
- ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని చాలా సీరియస్‌గా పరిగణించాల్సి ఉంది
- అది అమెరికాతో ఉన్న భారత వాణిజ్య ఒప్పందాన్ని విధ్వంసం, విచ్ఛిన్నం చేసే అవకాశం
- 25 శాతం భారత గూడ్స్‌పై విధిస్తూ తీసుకున్న నిర్ణయం మనల్ని ప్రమాదంలోకి నెట్టే అవకాశం



## భారత్-రష్యా బంధం.. 'ఐ డోంట్ కేర్'

- ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదు
- వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయి
- న్యూఢిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాం
- ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుంది

## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం



- న్యాయమూర్తికి కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను
- గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను.

హైదరాబాద్

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి - మిగతా3లో

## జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు రూ.2వేల కోట్ల గ్రాంట్

- ఆమోదం తెలిపిన కేంద్రం
- పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోద ముద్ర
- నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్‌సీడీసీ రూ.20వేల కోట్లు సేకరిస్తుంది
- నిధులను కొత్త ప్రాజెక్టులు, పాంట్ల విస్తరణ, సహకార సంస్థలకు రుణాలు ఇవ్వడం, మూలధన అవసరాలను తీర్చేందుకు రుణాలు



## చదువుతోనే అభివృద్ధి సాధ్యం



- అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలి
- మంచి విద్యనందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి
- 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ
- విద్య, నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నది

నల్గొండ

నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి రాష్ట్ర రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో - మిగతా3లో



## భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది

- మోదీ, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసు..
- ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయి
- ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారు
- అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారు
- రాహుల్ గాంధీ విమర్శలు..!

## సిగాచి పేలుడు... సర్కార్‌కు నోటీసులు




- సిగాచి పరిశ్రమ ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్..
- ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ
- మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది
- పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని పిటిషన్
- బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని స్పష్టం

హైదారాబాద్

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన సిగాచి పరిశ్రమ ఘోర పేలుడు ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు అయ్యింది. సిగాచి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించలేదని న్యాయవాది కె.బాబూరావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో సిగాచి పరిశ్రమ ప్రమాదంపై - మిగతా3లో

# దేశ ప్రయోజనాలే ముఖ్యం




న్యూఢిల్లీ: దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. "భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. "భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు"అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు స్పష్టం చేశారు. "ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది"అంటూ ఆక్షేపించారు.

# జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు రూ.2వేల కోట్ల గ్రాంట్..



రూ.2వేల కోట్ల వ్యయంతో జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. 2025-26 నుంచి 2028-29 వరకు నాలుగేళ్ల కాలానికి పథకం కోసం రూ.2వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్‌సీడీసీ రూ.20వేల కోట్లు సేకరిస్తుందని.. ఈ నిధులను కొత్త ప్రాజెక్టులు, ప్లాంట్ల విస్తరణ, సహకార సంస్థలకు రుణాలు ఇవ్వడం, మూలధన అవసరాలను తీర్చేందుకు రుణాలు అందించేందుకు వినియోగిస్తుందని తెలిపారు. దీంతో 13,288 సహకార సంఘాల్లోని 2.9 కోట్ల మంది సభ్యులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా పాడి పరిశ్రమ, పశువులు, మత్స్య సంపద, చక్కెర, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ వంటి వివిధ రంగాలలో కార్మికులతో పాటు మహిళల నేతృత్వంలో సహకార సంస్థలు నడుస్తున్నాయి. ఈ సందర్భంగా ఇటార్సి-నాగ్‌పూర్ నాల్గో రైల్వేలైన్‌పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. మోదీ ప్రభుత్వం ఇటార్సీ, నాగ్‌పూర్ మధ్య నాలుగో లైన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. ఢిల్లీ-చెన్నైతో పాటు ముంబయి-హౌరాను కలిపే కారిడార్‌లో నిర్మించనుండగా.. ఇది నాలుగు దిశలను కలిపే స్థానం అని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# భారత్-రష్యా బంధం.. 'ఐ డోంట్ కేర్'





ఇంటర్నెట్‌డెస్క్: భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని కూడా తెలిపారు. తాజాగా రష్యా, భారత్‌లను ఉద్దేశిస్తూ ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ట్రూత్ సోషల్‌లో ఆయన ఓ పోస్టు పెట్టారు. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. న్యూదిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నామన్నారు. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుందని ఆరోపించారు. ఈసందర్భంగా రష్యా, యూఎస్‌లు కలిసి ఎలాంటి వ్యాపారం చేయట్లేదని ట్రంప్ స్పష్టంచేశారు. అనంతరం ఆ దేశ మాజీ అధ్యక్షుడు దిమిత్రి మద్వెదేవ్‌పై విరుచుకుపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతుందని, అది యుద్ధానికి దారితీయొచ్చని దిమిత్రి హెచ్చరించడంపై ట్రంప్ స్పందిస్తూ.. ఆయన ఇంకా అధ్యక్షుడిననే అనుకుంటున్నారని విమర్శించారు. ఆయన ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారని హెచ్చరించారు. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా సుంకాలు విధిస్తామని భారత్‌తో సహా పలు దేశాలను ఇటీవల పలుమార్లు అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. ఈక్రమంలో ఇదే కారణాన్ని చూపుతూ.. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు, పెనాల్టీలు కూడా విధించారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూదిల్లీ ఒకటని ఆరోపించారు. ఆగస్టు 1 నుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తుందన్నారు. రష్యా నుంచి దిగుమతుల కారణంగా యూఎస్ పెనాల్టీలకు గురైన తొలి దేశం భారత్. ఈ సుంకాలపై భారత్ స్పందిస్తూ.. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## అండమాన్ నికోబార్‌లో తొలిసారి 'ఈడీ' సోదాలు!

ఇంటర్నెట్ డెస్క్: ఓ మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అండమాన్ నికోబార్ దీవుల్లో సోదాలు నిర్వహించారు. ఈ దీవుల్లో ఈడీ తనిఖీలు చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఓ సహకార బ్యాంకు రుణాల వ్యవహారంలో అవకతవకలకు పాల్పడినట్లు స్థానిక కాంగ్రెస్ మాజీ ఎంపీ కుల్దీప్‌రాయ్ శర్మ తదితరులపై ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు పోర్ట్ బ్లెయిర్ పరిసరాల్లోని తొమ్మిది ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. కోల్‌కతాలోనూ తనిఖీలు కొనసాగాయి.

**కేసు నేపథ్యమిది..**

అండమాన్ నికోబార్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు (ఏఎన్ఎస్‌సీబీ) ద్వారా రుణాలు, ఓవర్‌డ్రాఫ్ట్ మంజూరులో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు 15 షెల్ సంస్థలు సృష్టించి.. బ్యాంకు నుంచి రూ.200 కోట్లకుపైగా రుణాలను మోసపూరితంగా తీసుకున్నారని అధికారులు వెల్లడించారు.

**ధర్మస్థల మిస్టరీ.. బయటపడిన అవశేషాలు**

ఈ రుణాల్లో చాలావరకు నగదు రూపంలో ఉపసంహరించుకుని.. గతంలో బ్యాంకు వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన కుల్దీప్‌రాయ్ శర్మకు, ఇతరులకు ముట్టజెప్పినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఈ నెల 18న శర్మను అరెస్టు చేశారు. ఈ నెల 29న కోర్టు ఆయన్ను మూడు రోజుల పోలీసు కస్టడీకి పంపింది.

# తనకు తానే వాదించుకున్న మహిళకు జీవిత ఖైదు

భర్త హత్య కేసులో ప్రొఫెసర్‌కు జీవిత ఖైదు

తన కేసు తానే వాదించుకుని సంచలనమైన మమతా పాఠక్



ఛతర్‌పూర్: భర్త హత్య కేసులో కోర్టులో తానే వాదించుకుని సంచలనంగా మారిన మాజీ ప్రొఫెసర్ మమతా పాఠక్‌కు జీవిత ఖైదు పడింది. జిల్లా కోర్టు తీర్పును పునరుద్ఘాటించిన మధ్యప్రదేశ్ హైకోర్టు 97 పేజీల వివరణాత్మక తీర్పు ఇచ్చింది. రిటైర్డ్ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ నీరజ్ పాఠక్ 2021లో తన సొంత ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. మొదట విద్యుత్ షాక్‌తో మరణించారని నమోదు చేసిన పోలీసులు.. పోస్ట్‌మార్టం ఫలితాలు, పరిశోధనల తరువాత అతని భార్య, మమతా పాఠక్‌పై హత్యా అభియోగం మోపారు. ఆమెను దోషిగా 2022లో కోర్టు తేల్చింది. జీవిత ఖైదు విధించింది. అయితే మానసిక వికలాంగుడైన బిడ్డను చూసుకోవడానికి ఆమెకు మధ్యంతర బెయిల్ మంజూరైంది. జిల్లా కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా ఆమె మధ్యప్రదేశ్ హైకోర్టు జబల్పూర్ బెంచ్‌లో అప్పీల్ చేసుకుంది. కోర్టులో తన కేసు తానే వాదించింది. ఆ సందర్భంగా.. వేడి వల్ల కాలిన గాయాలు, విద్యుత్ షాక్‌తో కలిగిన గాయాలు ఒకేలా కనిపిస్తాయని, రసాయన విశ్లేషణ మాత్రమే వాటి తేడాను కనిపెట్టగలదని వాదించారు. ఆమె వాదన కోర్టును దిగ్భ్రాంతికి గురిచేసింది. 'ఆ విషయం చెప్పడానికి మీరు కెమిస్ట్రీ ప్రొఫెసరా?' అని న్యాయమూర్తి ప్రశ్నించగా.. ఆమె అవునని సమాధానం ఇచ్చారు. ఆమె తార్కిక విధానం, అత్యంత ఒత్తిడిలో కూడా ప్రశాంతంగా వాదించడం, హత్య కేసులో విచారణ ఎదుర్కొంటున్నప్పుడు కూడా ఆమె ధైర్యం కోల్పోకపోవడం వీడియో ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించింది. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన కోర్టు మమతా పాఠక్‌కు న్యాయమైన విచారణ జరిగేలా చూసేందుకు సీనియర్ న్యాయవాది సురేంద్ర సింగ్‌ను అమికస్ క్యూరీగా నియమించింది. సుదీర్ఘ చర్చలు, సాక్ష్యాల తరువాత పరిస్థితులు ఆమె నేరం చేసినట్టు స్పష్టంగా ఉందని కోర్టు గమనించింది. సుప్రీంకోర్టు తీర్పులు, న్యాయపరమైన పూర్వాపరాలను ప్రస్తావించిన కోర్టు.. మమతా పాఠక్‌ను దోషిగా తేల్చిఇంది. జీవిత ఖైదు విధించింది.

## ఎన్డీఏ కూటమితో పన్నీరుసెల్వం బ్రేకప్



చెన్నై: తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే మాజీ కోఆర్డినేటర్ ఓ పన్నీరుసెల్వం ఎన్డీఏ కూటమితో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్నారు. ఎన్డీఏ నుంచి వీడిపోతున్నట్లు ప్రకటించారు. ఈ మార్పు చోటుచేసుకోవడానికి పూర్వం.. ఇవాళ ఉదయం తమిళనాడు సీఎం స్టాలిన్‌తో పన్నీరుసెల్వం భేటీ అయ్యారు. చెన్నైలోని థియోసోఫికల్ సొసైటీలో స్టాలిన్ మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో ఆయన్ను పన్నీరుసెల్వం కలిశారు. ఇటీవల ప్రధాని మోదీ తమిళనాడులోని చోళపురం విజిట్ చేశారు. ఆ సమయంలో ఆయనతో భేటీకి ఓపీఎస్ అపాయింట్‌మెంట్ కోరారు. కానీ మోదీని కలిసేందుకు ఆయనకు అపాయింట్‌మెంట్ దొరకలేదు. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాల్లో.. కేంద్ర ప్రభుత్వాన్ని పన్నీరుసెల్వం విమర్శించారు. సర్వశిక్షా అభియాన్ నిధుల విడుదలలో జాప్యం జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి నుంచి ఓపీఎస్ వైదొలిగిన విషయాన్ని మాజీ మంత్రి పన్రుటి రామచంద్రన్ ధ్రువీకరించారు. 2026లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దాని కోసం త్వరలో ఓపీఎస్ రాష్ట్రవ్యాప్తంగా టూర్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. విజయ్‌కు చెందిన తమిళ వెట్రి కజగం పార్టీతో పన్నీరుసెల్వం జత కట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## వామ్మో.. ఇది విధ్వంసమే



న్యూఢిల్లీ: భారత వస్తువులపై 25 శాతం సుంకాన్ని విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని చాలా సీరియస్‌గా పరిగణించాల్సి ఉందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పష్టం చేశారు. అది అమెరికాతో ఉన్న భారత వాణిజ్య ఒప్పందాన్ని విధ్వంసం, విచ్ఛిన్నం చేసే అవకాశం ఉందన్నారు. 'ట్రంప్ 25 శాతం సుంకాలు విధింపు తీవ్రమైన విషయం. 25 శాతం భారత గూడ్స్‌పై విధిస్తూ తీసుకున్న నిర్ణయం మనల్ని ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉంది. రష్యా నుండి చమురు గ్యాస్ కొనుగోలు చేస్తున్నందుకు సుంకం విలువ మరింత పెరిగే అవకాశం ఉంది. అది 35 నుంచ 45 శాతం పెరగవచ్చు. 100 శాతం జరిమానా గురించి చర్చ జరుగుతోంది. ఇది అమెరికాతో భారత వాణిజ్యాన్ని నాశనం చేస్తుంది. అమెరికాతో వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల్లో అది తగ్గే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేం. అలా కాకపోతే మన ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎందుకంటే అమెరికా అనేది మనకు చాలా పెద్ద మార్కెట్' అని శశిథరూర్ పేర్కొన్నారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు విధిస్తూ బుధవారం(జూలై 30) ఓ ప్రకటన విడుదల చేశారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంత న్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. 'భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు"అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు స్పష్టం చేశారు. "ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది' అంటూ అసహనం వ్యక్తం చేశారు.

## భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25శాతం సుంకాలు విధించడంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మండిపడ్డారు. ట్రంప్ 30-32 సార్లు కాల్పుల విరమణపై ప్రకటన చేరశారని.. ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయని వ్యాఖ్యానించారన్నారు. ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారని.. అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. దీని వెనుక అసలు కారణాలు ఏంటీ? ఆయనపై ఎవరి నియంత్రణ ఉంది? విదేశాంత మంత్రి ప్రసంగాలు చేస్తూ.. దేశ విదేశాంగ విధానం ఆకట్టుకుంటుందని చెబుతున్నారని విమర్శించారు. ఓ వైపు అమెరికా.. మరో వైపు చైనా వెంట పడుతోందని.. ప్రతినిధి బృందాలను పంపినా ఓ దేశం పాకిస్తాన్ వైఖరిని ఖండించలేదన్నారు. దేశాన్ని ఎలా పరిపాలిస్తున్నారంటూ నిలదీశారు. పూర్తిగా గందరగోళ పరిస్థితి ఉందని.. మోదీ తన ప్రసంగంలో చైనా, ట్రంప్ పేర్లను ప్రస్తావించలేదని.. పాకిస్తాన్ సైనిక అధిపతితో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భోజనం చేస్తున్నారని.. తాము గొప్ప విజయం సాధించామని ప్రధాని చెబుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయం ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈ విషయం తెలుసునన్నారు. ఈ విషయంలో ట్రంప్ వాస్తవాలు చెప్పినందుకు సంతోషంగా ఉందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తుందని ప్రపంచమంతా తెలుసునని.. అదానీకి సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందన్నారు. మోదీ ఒకే వ్యక్తి పని చేస్తారని.. ఆ వ్యక్తి అదానీ మాత్రమేనన్నారు.

# ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

ధర్మాసనం తిరస్కరించింది. 'అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అనే సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది. పార్టీ ఫిరాయింపులకు ఫుల్ స్టాప్ పెట్టే అంశంపై పార్లమెంట్ ఆలోచించాలి. న్యాయస్థానం విచారణ మొదలుపెట్టాకే.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారు. మేము జోక్యం చేసుకునేంత వరకు స్పీకర్ నోటీసులు ఇవ్వకపోవడం సమంజసం కాదు. పదో షెడ్యూల్ ఉద్దేశాలు నెరవేరుతున్నాయా ? లేదా అని ఆలోచించాలి. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేసే ఎత్తుగడలు మంచివి కావు అని సీజేఐ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఒకవేళ విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ తగు నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేశారాయన. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై విజయం సాధించిన ఎమ్మెల్యేలు.. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, సంజయ్ కుమార్.. అటుపై అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలని పలువురు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్ ను కోరారు. అయినా, స్పీకర్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవటంతో.. పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ న్యాయస్థానాలను ఆశ్రయించింది.



### హైకోర్టులో ఎదురుదెబ్బ టు సుప్రీం కోర్టు తీర్పు దాకా.. అనర్హత పిటిషన్ల టైం లైన్

2024 ఏప్రిల్‌లో.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు పది మందిని అనర్హులుగా ప్రకటించాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు

09.09.2024.. నాలుగు వారాల్లో విచారణ షెడ్యూల్ ఇవ్వాలని స్పీకర్ కార్యాలయానికి జస్టిస్ బి విజయ్‌సేన్ రెడ్డి బెంచ్ ఆదేశం.

22.11.2024.. హైకోర్టు డివిజన్ బెంచ్, సింగిల్ బెంచ్ ఆదేశాలను రద్దు చేస్తూ.. స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సిన సమయం.. రీజనబుల్ టైం కావాలంటూ వ్యాఖ్య. స్పీకర్‌కు షెడ్యూల్ ఖరారు చేయాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

జనవరి 2025.. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించిన పిటిషనర్లు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, వివేకానంద

10.02.2025.. పార్టీల హక్కులు నిర్లక్ష్యం చేయబడకూడదు అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానిస్తూ.. స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సిన 'రీజనబుల్ టైం' అంటే ఎంత? అని ప్రశ్నించింది.

18.02.2025.. సుప్రీం కోర్టు తదుపరి విచారణకు తేదీ నిర్ణయించింది, స్పీకర్ సమాధానం కోసం వేచి చూసింది.

2025 మార్చి 4 - కోర్టు స్పీకర్, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ కార్యదర్శి, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

03.04.2025.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. సుప్రీం కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

31.07.2025.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాల్సిందేనని స్పీకర్‌కు కాలపరిమితి విధిస్తూ మరీ సుప్రీం కోర్టు తుది తీర్పు

# ఫ్యూచర్ సిటీకి గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు

**హైదరాబాద్ :** తెలంగాణలో 'ఫ్యూచర్‌సిటీ'కి అనుసంధానంగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం ప్రారంభం కానుంది. ఓఆర్ఆర్ నుండి ఆర్ఆర్ఆర్ వరకు 41.5 కిలోమీటర్ల ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డును రెండు దశల్లో నిర్మిస్తారు. మొత్తం రూ.4,621 కోట్లతో నిర్మించే ఈ రోడ్డు వల్ల మహేశ్వరం, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. 100 మీటర్ల వెడల్పు, మెట్రో కోసం రిజర్వ్ చేసిన స్థలం దీని ప్రత్యేకతలు. ఈ ప్రాజెక్టుతో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ సౌత్ పార్ట్‌లో దాదాపు 30 వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని నిర్మిస్తున్నారు. అందులో భాగంగా ఔటర్ రింగు రోడ్డు.. రీజినల్ రింగు రోడ్డును కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ రహదారికి తాజాగా మార్గం సుగమమైంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలోని రావిర్యాల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగంలోని ఆమనగల్లు వరకు నిర్మించనున్న ఈ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు ఖరారయ్యాయి. దీనికి 'రతన్ టాటా రోడ్డు' అని నామకరణం చేయడం విశేషంఈ మొత్తం 41.5 కిలోమీటర్ల రహదారిని రెండు దశల్లో నిర్మించనున్నారు. మొదటి దశలో రావిర్యాలలోని టాటా ఇంటర్‌ఛేంజ్ నుంచి మీర్‌ఖాన్‌పేట వరకు 19.20 కిలోమీటర్లు నిర్మిస్తారు. రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్ల మేర నిర్మిస్తారు. హెచ్ఎండీఏ టెండర్లను ఖరారు చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 'ఫ్యూచర్‌సిటీ' ప్రాజెక్టుకు ఈ రహదారి కీలక అనుసంధానం కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌లో మరో అత్యాధునిక వ్యాపార, వాణిజ్య కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే



మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లోని ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. స్కిల్స్ యూనివర్సిటీకి కూడా ఈ రోడ్డు అనుసంధానం కావడం అదనపు ప్రయోజనంనిర్మాణ వ్యయం మె?త్తం రూ. 4,030 కోట్లు కాగా.. 1,003 ఎకరాల భూసేకరణ కోసం రూ. 591 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డులో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలు ప్రత్యేకతలు చేర్చారు. రహదారిని మొత్తం 100 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం 3+3 వరుసల రహదారిగా నిర్మాణం చేపడుతున్నారు. భవిష్యత్తులో అవసరమైతే దీన్ని 4+4 వరుసలకు విస్తరించవచ్చు. రహదారి మధ్యలో 20 మీటర్ల స్థలాన్ని మెట్రో లేదా రైల్వే ప్రాజెక్టుల కోసం రిజర్వ్ చేశారు. మూడు లైన్ల సర్వీస్ రోడ్డుతో పాటు 2 మీటర్ల గ్రీన్‌బెల్ట్, 3 మీటర్ల సైకిల్ ట్రాక్, 2 మీటర్ల ఫుట్‌పాత్, 2 మీటర్ల యుటిలిటీ కారిడార్‌ను కూడా నిర్మిస్తున్నారు.ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య మొత్తం 11 గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను నిర్మించాలని ప్రభుత్వం గతంలో ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా రావిర్యాల-ఆమనగల్లు రహదారి నిర్మాణానికి అడుగులు పడటం మొదటి విజయం. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు, లక్షలు, కోట్లలో ఉండగా.. రేడియల్ రోడ్డు అందుబాటులోకి వస్తే ధరలు మరింత పెరగనున్నాయి.

# వస్తానంటున్న... రాజాసింగ్

**హైదరాబాద్ :** ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి వార్తల్లో నిలిచిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా స్వామిజీలను దర్శించుకుంటున్నారు. ఈ రోజు శంఖేశ్వర్ భవన్‌లో కొలువైన పూజ్య ఆచార్య శ్రీ సూరీశ్వర్జీ మహారాజ్ ను దర్శించుకున్నారు. అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాష్ట్ర-సంత్ శ్రీ లలితప్రభ జీ, శ్రీ చంద్రప్రభ జీని సైతం దర్శించకుని ఆశీర్వాదం తీసుకున్నారు. వీరి ఆశీర్వాదంతో సమాజం, దేశ సేవ చేయాలనే తన సంకల్పానికి మరింత శక్తి లభిస్తుందన్నారు. ఈ వివరాలను రాజాసింగ్ తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు. అయితే.. రాజాసింగ్ వరుసగా స్వామిజీలను కలిసి ఆశీర్వాదాలు తీసుకుంటుండడం హాట్ టాపిక్ గా మారింది. బీజేపీకి రాజీనామా చేసిన తర్వాత ఆయన ఏ పార్టీలోనూ ఇంత వరకు చేరలేదు. భవిష్యత్ కార్యాచరణపై ఆయన త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తారని.. ఈ నేపథ్యంలోనే స్వామిజీలను కలిసి ఆశీర్వాదాలు తీసుకుంటున్నారన్న చర్చ సాగుతోంది. 2014, 18, 23 ఎన్నికల్లో బీజేపీ నుంచి గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల బరిలో దిగిన రాజాసింగ్ హ్యాట్రిక్ విజయాలు అందుకున్నారు. 2018-23 మధ్య ఆయన ఓ సారి పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఓ వర్గంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న విమర్శల నేపథ్యంలో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే.. గత అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. సస్పెన్షన్ ఎత్తివేసి



మళ్లీ గోషామహల్ నుంచి పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించింది బీజేపీ. ఆ ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. బీజేపీ నుంచి 2023లో తెలంగాణలో గెలిచిన ఎమ్మెల్యేలందరిలో రాజాసింగ్ మాత్రమే పార్టీలో సీనియర్. అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలిచింది కూడా ఆయనే. ఈ నేపథ్యంలో బీజేపీ శాసనసభా పక్ష నేత పదవి తనకు ఖాయమని రాజాసింగ్ భావించారు. కానీ పార్టీ హైకమాండ్ మాత్రం మహేశ్వరరెడ్డికి అవకాశం ఇచ్చింది. అనంతరం వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగాలని ఆశించారు. కానీ మాధవిలతను అక్కడి నుంచి పోటీకి దించింది బీజేపీ హైకమాండ్. ఈ రెండు విషయాల్లో తీవ్ర మనస్థాపానికి గురైన రాజాసింగ్.. పార్టీ పెద్దలను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తూ వచ్చారు.ముఖ్యంగా రాష్ట్రంలో అగ్రనేతలు అని చెప్పుకునే వారే పార్టీ ఎదగకపోవడానికి కారణమని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో పార్టీ అధ్యక్షుడిగా రామ్ చందర్ రావును నియమించిన రోజే ఆయన రాజీనామా చేశారు. అయితే.. పార్టీ రాష్ట్ర నేతలపై దుమ్మెత్తి పోస్తున్న రాజాసింగ్.. మోదీ, అమిత్ షాలపై మాత్రం పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. దీంతో ఆయన మళ్లీ బీజేపీలోకి ఎంట్రి ఇచ్చే అవకాశం ఉందన్న చర్చ కూడా సాగుతోంది.

## కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్ట్

**హైదరాబాద్:** ప్రభుత్వానికి చేరిన కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్ట్‌ను లాకర్‌లో పెట్టారు. దీనిపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డికి సమాచారం ఇచ్చిన సీఎస్ రామకృష్ణారావు... ఈ తుది నివేదికను లాకర్‌లో పెట్టారు. ఈ తుది నివేదికపై ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, సీఎస్ రామకృష్ణారావులు కీలక అధికారులతో భేటీ అయ్యారు. కేబినెట్‌లో చర్చించే ముందు షీల్డ్ కవర్ ఓపెన్ చేయనుంది ప్రభుత్వం. ఈ నివేదికను కేబినెట్‌లో చర్చించిన తర్వాత లీగల్ ఒపీనియన్‌కు పంపనుంది ప్రభుత్వం. లీగల్ విషయాలపై అడ?్వకేట్ జనరల్‌కి రిఫర్ చేయనుంది. దీనిపై లీగల్ ఒపీనియన్ వచ్చిన తర్వాత అసెంబ్లీలో పెట్టే యోచనలో ఉంది తెలంగాణ సర్కారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశానికి సంబంధించి గురువారం బీఆర్కే భవన్‌కి వచ్చిన కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. షీల్డ్ కవర్‌లో రెండు డాక్యుమెంట్లను ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జకు అందజేశారు. 500 పేజీల చొప్పున.. మొత్తం వెయ్యి పేజీలతో కమిషన్ తుది నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సుమారు 15 నెలలపాటు విచారణ జరిపి తుది నివేదికను రూపొందించింది.

## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..

-మొదటిపేజీ తరువాయి

మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.

### లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు

కష్టకాలంలో మాకు అండగా నిలిచిన లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు. నేను అర్థం చేసుకున్నట్లుగా, 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మాకు మూడు నెలల సమయం ఉంది. పనిలోకి వెళదాం బాయ్స్! అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సత్యమేవ జయతే.. జై కేసీఆర్! జై తెలంగాణ! అని కేటీఆర్ నినదించారు.

## సిగాచి పేలుడు... సర్కార్‌కు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని ఫిటిషన్‌లో పేర్కొన్నారు బాబూరావు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని స్పష్టం చేశారు. సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకూ అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై సీఎం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న సంభవించిన ఘోర పేలుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని పిటిషనర్ కోరారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143మంది కార్మికులు ఉన్నారని సిగాచి పరిశ్రమ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొందని ఆయన తెలిపారు. అయితే, వాస్తవానికి 163 మంది కార్మికులు ఉన్నారని సెక్యూరిటీ గేటు వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు ధృవీకరిస్తున్నాయని వెల్లడించారు. గల్లంతైన 8 మంది కార్మికులకు సంబంధించి వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ వారిని మరణించిన వారి కిందనే ప్రకటించి పరిహారం అందించాలని కోరారు. ఈ దుర్ఘటనలో బాధితులకు పూర్తి సత్వర న్యాయం జరగాలని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని కోర్టుకు కె.బాబూరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం విషయంలో క్లారిటీ లేదని, విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని పిల్‌లో పేర్కొన్నారు. కాగా, సిగాచి పరిశ్రమ ఘటన తెలంగాణ రాష్ట్రం వారికే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికుల కుటుంబాలకు కన్నీటి కథలను మిగిల్చింది.

## చదువుతోనే అభివృద్ధి సాధ్యం



-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల్లో తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని , నెల రోజుల్లో ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బాత్రూంలు, ఇతర సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. కేరళలో 99.9% అక్షరాస్యత ఉండగా, మన రాష్ట్రంలో 60 శాతం ఉందని , విద్య, నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. నర్సింగ్ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, సెల్ ఫోన్ జోలికి వెళ్ళవద్దని, ప్రజలకు మంచి సేవలు అందించాలని, సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 4 న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కళాశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా 20 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించనున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 100 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించామని, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్ఎల్ఎం, ఎం ఫార్మసీ, కోర్సులు,భవనాలు మంజూరు చేశారని ,2026-27 సంవత్సరంలో అడ్మిషన్లు సైతం ప్రారంభం కానున్నాయని, లా, ఫార్మసీకి మంచి డిమాండ్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యాభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అంతేకాక గత ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టినప్పటికీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 6000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మంచి విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నర్సింగ్ కోర్స్ చాలా ఉత్తమమైనదని, వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అడుగు అని అన్నారు. రోగులు ముందుగా స్టాఫ్ నర్స్ ని సంప్రదిస్తారని, డాక్టర్ కన్నా స్టాఫ్ నర్స్ ముఖ్యమని, రోగి ప్రాణాలు కాపాడటంలో స్టాఫ్ నర్స్ పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మెడికల్ టూరిజం లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకోవాలని ,ప్రస్తుతం నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవనంలో స్టాఫ్ క్వార్టర్స్ ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## భారత జాతీయోద్యమ పిత

బాలగంగాధర తిలక్ (జూలై 23, 1856 – ఆగస్టు 1, 1920) స్వరాజ్య పోరాటంలో పాల్గొన్న తొలితరం త్యాగమూర్తులతో బాలగంగాధర తిలక్ అగ్రగణ్యులు. ఆయనను భారత జాతీయోద్యమ పితగా పేర్కొంటారు. తిలక్ జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించాడు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలను ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో ఆయన పాత్ర మరిచి పోలేనిది. భరత జాతిని స్వాతంత్ర్య సమరోత్సాహంతో జాగృత మొనర్చిన మహానేత లోకమాన్య తిలక్. అందుకే ఆయనను భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూల కారకుడుగా భావిస్తారు. బాలగంగాధర తిలక్ 1856 జూలై 23వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రంలోని రత్నగిరిలో మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు, ఉపాధ్యాయుడు. బాల్యంలో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణిత శాస్త్రంలో విశేష ప్రతిభ కనబరచేవారు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటి తనం ఆయన సహజ గుణం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్య నభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకరు. ఆంగ్ల విద్యను అందుకున్న తొలి తరం భారతీయులలో అగ్రగణ్యులు. ఆంగ్ల విద్య ప్రభావంతో భారతీయులు అనుభవిస్తున్న బానిసత్వం గురించి తెలుసుకున్న వర్గంలో కూడా తిలక్ అగ్రగణ్యులే. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు అతను తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకు వచ్చింది. ఆయన అక్కడ ఆంగ్లో–వెర్నాక్యులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్య సించారు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే అతను తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయారు. మెట్రిక్యు లేషన్ చదువు తున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక అతను దక్కన్ కళాశాలలో చేరారు. 1877లో అతను గణిత శాస్త్రంలో ప్రథమ శ్రేణిలో పట్టభద్రు డయ్యారు. ఆ తర్వాత తన చదువును కొనసాగించి ఎల్ ఎల్ బి పట్టా కూడా పొందారు. తిలక్ 1890లో కాంగ్రెస్ లో చేరారు. కానీ త్వరలోనే కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని అతను నమ్మారు. అప్పటి వరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరి వారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాల గురించి మెతక వైఖరి తో చర్చించడానికే పరిమితం అయ్యేది. మితవాదుల ధోరణి సమ్మతంగా ఉండేది కాదు. విన్నపాలు, వినతులు వలస ప్రభుత్వాన్ని లొంగదీయ లేవని తిలక్ సిద్ధాంతం. దాదాభాయ్ నౌరోజీ అంటే ఎంతో గౌరవం. భారత పేదరికం బ్రిటిష్ పుణ్యమేనన్న నౌరోజీ సిద్ధాంతాన్ని సమర్థించడమే కాకుండా, తన పత్రికలో ఎంతో ప్రాచుర్యం కల్పించారు. అలాగే గోఖలే చాలా అంశాలలో తిలక్ కు విభేదాలు ఉండేవి. కాంగ్రెస్ నేతల విధానాలపై తిలక్ ఘాటైన విమర్శలు చేశారు: "మీరు సంవత్సరాని కొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు." అని, "అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్‌స్టిట్యూషన్)" అన్నారు. కాంగ్రెస్ సమావేశాలను 3–డే తమాషాగా అభివర్ణించారు. "స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను." అని తీర్మానించారు. 1889లో బొంబాయి కాంగ్రెస్ మహాసభకు ప్రతినిధిగా హాజరైన తిలక్ అక్కడనే లాలాలజ్‌పత్ రాయ్, బిపిన్‌చంద్ర పాల్‌ను కలుసు కున్నారు. ఆ ముగ్గురు మహా నేతలు భారతదేశ చరిత్రలో లాల్–బాల్–పాల్‌గా ప్రసిద్ధులైనారు. వారితోనే కాంగ్రెస్‌లో అతివాదుల శకం ప్రారంభమైంది. 1907లో మహారాష్ట్ర లోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోగా, మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టు కున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్, ఆయన మద్దతు దారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటైనారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్య విద్యా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అది భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని అగౌరవ పరచి భారతీయ విద్యార్థులను చిన్న బుచ్చే విధంగా ఉందని, ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం ఆయనది. ప్రతి భారతీయునికి భారతీయ సంస్కృతి గురించి, భారత దేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అదే ఆశయంతో అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి "దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ"ని స్థాపించారు. తర్వాత తాను నడిపిన పత్రికలు "మరాఠా (ఆంగ్ల పత్రిక)", "కేసరి (మరాఠీ పత్రిక)" లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశారు. బాల్య వివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించారు. జాతీయ స్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలి పెట్టలేదు. మొట్టమొదటి సారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం మొదలు పెట్టారు. తన పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో ఆయనకు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదల య్యాక అతను స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆయనకు ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే అతను "గీతారహస్యం" అనే పుస్తకం రాశారు. తిలక్ చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని ఆయన అభిప్రాయం. భగవద్గీతపై ఆయన రచించిన భాష్యం–856 పేజీల గీతా రహస్యం అనే ఉద్గ్రంథం మొదటి కూర్పు ఆరు వేల ప్రతులు ఒక పక్షంలోనే అమ్ముడు పోయాయంటే అది ఎంత ప్రజాభిమానమైన గ్రంథమో స్పష్టం అవుతున్నది. అన్ని భారతీయ భాషల్లో దాని అనువాదాలు వెలువడ్డాయి. 1916 ఏప్రిల్ లో హోంరూల్ లీగ్‌ని స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మధ్య భారత దేశంలో గ్రామ గ్రామాన తిరిగారు. అనీబిసెంటు అదే సంవత్సరం సెప్టెంబర్‌లో మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. ఆ ఉద్యమం ఉధృతంగా కొన సాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో ఆయన లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటేగు "బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారత దేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచ డానికి వీలుగా అన్ని పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్ని వ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున ప్రకటించారు. బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనీబిసెంటు ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేయగా, ఆ ప్రకటన స్పష్టంగా లేక పోవడంతో, తిలక్ విభేదించగా, ఇద్దరు నాయకులదీ చెరొక దారి కావడంతో హోంరూల్ ఉద్యమం చల్లబడి పోయింది. కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగింది. అందుకే 1920లో ఆగస్టు 1వ తేదీన తిలక్ మరణం తో జాతీయోద్యమం చుక్కాని లేని నావ అవుతుందని చాలా మంది భయపడ్డారు.

# తల్లిపాలకు మించిన ఆహారం లేదు





పిల్లలకు తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమనీ, చంటి పిల్లలకు చనుబాలిస్తేనే తల్లికి జన్మ ధన్యమైనట్లనీ, పాలిచ్చేతల్లి ఉంటే చంటిపిల్లలకు ఇక ప్రపంచంలో ఏమీ అవసరం లేదనీ ఒకనాడు భావించే వారు. పిల్లల్ని కనడం, పాలివ్వడం ఒక వరంగా, మాతృత్వానికి పరాకాష్టగా భావించేవారు ఆనాడు. తల్లిపాల ద్వారా ప్రపంచం లోని క్షీరదాలు తమ పిల్లలను తమ పాలతోనే పెంచుతున్నప్పటికీ, ప్రకృతి సహజంగా ప్రసాదించిన తల్లి పాలను ఉపయోగించుకోక పోవడం మానవజాతి పరిణామంలో ఒక చిత్రాతి చిత్రమైన పరిస్థితి. నేడు వివిధ కారణాల వల్ల తల్లిపాలకు ప్రత్యామ్నాయం అనుసరించడం అత్యంత బాధాకరం. తల్లిపాలను భారత దేశంలో కేవలం 37 శాతం మంది పిల్లలే ఆరునెలల వరకు తాగుతున్నారు. అంటే పిల్లలకు ఎంత తక్కువ పాళ్ళల్లో తల్లి పాలు అందిస్తున్నారో అర్థం అవుతోంది. కారణం తల్లిపాల గొప్పతనం తెలియక పోవడం కావచ్చు, కొంతమంది వక్షోజాలు అందం తగ్గుతుందనో, లేదా ఇచ్చే వెసులుబాటు లేకపోవడమో కానీ చాలామంది శిశువులకి తల్లిపాల రుచి అందడం లేదు. నిజానికి చనుబాలు పిల్లలకు ప్రత్యేక ఔషధంగా పనిచేస్తాయి. తల్లిపాలను సరిగ్గా పిల్లలకు ఇవ్వగలిగితే ఏటా 8.23 లక్షల మంది పిల్లలను ఐదేళ్ల లోపు మరణించకుండా కాపాడు కోవచ్చు. పిల్లలకు చనుబాలు ఇవ్వక పోవడం వల్ల, రొమ్ము కేన్సర్లతో మరణిస్తున్న మహిళల సంఖ్య 20 వేల వరకు ఉంది అంటే ఈ సమస్య ఎంత ఎక్కువగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తల్లి పాల విశిష్టతను తెలిపే రీతిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలుగా వాబా (వరల్డ్ అలైన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ ఎక్షన్ ) సంస్థ పర్యవేక్షణలో డబ్ల్యు. హెచ్.ఓ, యునిసెఫ్, బి.పి.ఎన్.ఐ వంటి అంతర్జాతీయ, జాతీయ సంస్థల అనుబంధంగా జరుపు తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. పుట్టిన పసి పిల్లలకు శక్తితో పాటు, శారీరక అనారోగ్య సమస్యలు, మానసిక పరమైన సమస్యలను తల్లి పాలు దరిచేర నియ్యవు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలు విధాలైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శిశువుకు తల్లిపాలను మించిన ఆహారం లేదు. ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన తల్లిపాలను తాగించినప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పెరగ గలుగుతుంది. తల్లి పాలలో కార్బోహైడ్రేట్స్ 7.1%, ఫాట్స్ 4.5%, ప్రోటీన్స్ 0.9%, మినరల్స్ 0.2%, డైజెస్టివ్ ఎంజైమ్స్, హార్మోన్లు, విటమిన్లు, యాంటీ బాడీలు, లింఫోసైట్లు ఉంటాయి. అందుకే తల్లిపాలను తప్పని సరిగా తాగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేస్తోంది. కన్న బిడ్డకు తల్లిపాలు పట్టించడం చాలా అవసరం. తల్లి పాలు తాగడం వల్ల పుట్టిన బిడ్డ రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కనుక బిడ్డకు కనీసం ఆరు నెలలు నిండే వరకైనా తల్లి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని వైద్యులు సూచిస్తుంటారు. మార్గదర్శకాల ప్రకారం 6 నెలల తర్వాత చనుబాలు మరిచి పోయేలా చేసి మరో ప్రత్నామ్నాయ ఆహారం ఇవ్వడం ప్రారంభించాలి. బిడ్డకు అవసరమైన పోషకాలు తల్లిపాల ద్వారా లభించాక, ఇతర ఆహారాల ద్వారా పిల్లలకు పోషకాలను అందించాలి. తల్లి బిడ్డకు తన చను పాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుంది. అంతేకాకుండా తల్లికి కూడా మేలు జరుగుతుంది. తల్లిపాలు పట్టించడం వల్ల శిశుకు ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ, డయేరియా, వాంతుల సమస్య నుంచి రక్షణ లభిస్తుంది. పిల్లలు పెద్దయ్యాక ఊబకాయం, మరికొన్ని ఇతర అనారోగ్య సమస్యల ముప్పు తగ్గుతుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. ప్రసవమయిన మొదటి రోజు నుండీ నాలుగు రోజుల వరకూ రొమ్ముల నుండీ చిక్కటి పసుపు పచ్చటి ద్రవం స్రవిస్తుంది. దీనిని కొలోస్ట్రమ్ లేదా "ముర్రుపాలు" అంటారు. ఆ తర్వాతే తెల్లటి పాలు వస్తాయి. ఈ ముర్రుపాలు శిశువులకు చాలా ముఖ్యం. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా బిడ్డకు జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉండవు. జీర్ణకోశ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. చాలా తేలికగా అరుగుదల జరుగుతుంది. బిడ్డకు మలబద్దక సమస్య ఉండదు. తల్లిపాల వలన ఆస్తమా, చెవి సంబందించిన వ్యాధులు రాకుండా కాపాడుతుంది. తల్లిపాల వలన... స్థూలకాయం ఉండదని శాస్త్రవేత్తల పరిశోధన వలన తేలింది. తల్లిపాలు... పిల్లల దశలో లుకేమియా వ్యాధి రాకుండా, అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి పెద్ద వయస్సులో రాకుండా కాపాడుతుంది. తల్లిపాలు – పిల్లల తెలివి తేటలను పెంచుతుంది. తల్లి పాలలో చాలా ఫాటీ ఆసిడ్స్ ఉన్నందున, ఇవి పిల్లలలో మెదడు పెరుగుదలకు ఉపయోగ పడుతుంది. తల్లి పాలకు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. తల్లి ఒడిలో బిడ్డ ఉన్నందున బిడ్డ చాలా అనుకూలమైన స్థితిలో ఉంటుంది. తల్లి బిడ్డల మధ్య బాంధవ్యం పెరుగుతుంది. అలాగే తల్లికి కల లాభాలలో తల్లిపాలు ఇచ్చినందు వలన తల్లికి ప్రసవానంతర సమయంలో బరువు తగ్గుటకు దోహద పడుతుంది. మానసిక వత్తిడిని తగ్గించి బాలింత దశలో రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ లాంటివి రాకుండా స్త్రీని కాపాడుతుంది. ఎంత ఎక్కువ కాలం తల్లి బిడ్డకు పాలు ఇస్తే అంత మంచిది. వ్యాధులు నుండి అంతే ఎక్కువ కాపాడుతుంది. ఆవు లేక గేదె పాలు తీసుకున్న పిల్లలు ఎక్కువ అలర్జీ సమస్యలకు గురి అవుతారు.

# జీవశాస్త్ర పితామహులు భార్గవ



పుష్ప మిత్ర భార్గవ ( ఫిబ్రవరి 22, 1928 – ఆగష్టు 1, 2017) (పి.ఎం.భార్గవ) భారత దేశపు అగ్రశ్రేణి శాస్త్రవేత్తల లో ఒకరు. సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) వ్యవస్థాపక డైరెక్టర్. భారత దేశంలో ఆధునిక జీవశాస్త్రం వాస్తుశిల్పిగా ప్రసిద్ధి చెందారు. భారత దేశంలో బయోటెక్నాలజీ రంగంలో మార్గదర్శకుడు మరియు "జెనెటిక్ ఇంజనీరింగ్" అనే పదాన్ని ఉపయోగించిన మొదటి వ్యక్తులలో ఒకరు. 70 వ దశకంలో బయో టెక్నాలజీ విభాగం ఏర్పాటులో భార్గవ కీలక పాత్ర పోషించారు. ఆయన హైదరాబాదులో మెడికల్ అవేర్ మరియు రెస్పాన్సిబుల్ సిటిజన్స్ ఛైర్మన్ కూడా. భార్గవ 1928 ఫిబ్రవరి 22 న అజయ్మేరు ( రాజస్థాన్ ) లో ఒక మధ్య తరగతి కుటుంబం లో, వైద్యుడు, ప్రజారోగ్య నిపుణుడైన రామ్ చంద్ర భార్గవ, గాయత్రి భార్గవ దంపతులకు జన్మించారు. 29ఏళ్ళప్రాయం లో కుటుంబం వారణాసికి మారగా, నేరుగా తొమ్మిదవ తరగతికి నేరుగా బెసెంట్ థియోసాఫికల్ స్కూల్లో చేరారు. పాఠశాల తర్వాత, అతను ఆ సమయంలో ఉత్తర ప్రదేశ్‌లోని ఉత్తమ సంస్థలలో ఒకటైన క్వీన్స్ కాలేజీ నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. 1944 లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ తో బీఎస్సీ, 1446లో ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ అలాగే 1949 లో 21 సంవత్సరాల వయస్సులో సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీ హెచ్ డీ పూర్తి చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి 1950 నుంచి 1953 మధ్య కాలంలో ప్రస్తుతం ఉన్న ఐఐసీటీలో, ఉస్మానియా యూనివర్సిటీలో పరోశధకుడిగా పనిచేశారు. తర్వాత 1953 నుంచి 56 వరకు అమెరికా వెళ్ళి అక్కడి యూనివర్సిటీ ఆఫ్ విస్కానిసన్, మెడిసన్‌లో ప్రఖ్యాత శాస్త్రవేత్త హెడెల్ బర్గర్‌తో కలిసి విస్తృతమైన పరిశోధనలు చేశారు. 1956– 57 వరకు లండన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ రిసెర్చ్‌లో పనిచేసి, 1977లో ఇండియాకు వచ్చి తిరిగి హైదరాబాద్‌లోని సెంట్రల్ లాబొరేటరీస్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌లో చేరారు. తర్వాత ఐఐసీటీలో పనిచేస్తూనే, ఆధునిక జీవశాస్త్ర విభాగాలలో పరిశోధన సంస్థ అయిన హైదరాబాద్ సెంటర్ ఆఫ్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీని స్థాపించారు. 1977 ఏప్రిల్ 1 న అది సెమీ అటానమస్ కేంద్రంగా స్థాపించ బడింది. 1990 లో డైరెక్టర్ పదవి నుంచి రిటైర్ అయ్యారు. భార్గవ యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, జర్మనీలలో పనిచేశారు. 50 కి పైగా దేశాలలో పర్యటించారు. భార్గవ భారత ప్రభుత్వ విధానాల గురించి బాగా తెలిసిన వ్యక్తి. నేషనల్ నాలెడ్జ్ కమిషన్‌లో వైస్ ఛైర్మన్ పదవిని పొందారు. జాతీయ భద్రతా సలహా మండలిలో సభ్యుడిగా, భారత ప్రభుత్వ జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీలో భారత సుప్రీంకోర్టు నామినీగా పనిచేశారు. భార్గవ చాలాకాలంగా సైన్స్ మరియు హేతుబద్ధతను ప్రోత్సహించడంలో, మూఢనమ్మకాలను వ్యతిరేకించడంలో పాలు పంచు కున్నారు. 1946 లో శాస్త్రవేత్తల ట్రేడ్ యూనియన్‌గా స్థాపించబడిన అసోసియేషన్ ఆఫ్ సైంటిఫిక్ వర్కర్స్ ఇన్ ఇండియాతో సంబంధం కలిగి ఉన్నారు. 1976 లో 42 వ రాజ్యాంగ సవరణలో భారతదేశ పౌరుల ప్రాథమిక విధిగా శాస్త్రీయ స్వభావాన్ని పొందు పరచడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. అంతర్జాతీయం గా గుర్తింపు పొందిన మాలిక్యులర్ బయాలజిస్ట్ గా ఆయన అందించిన సేవలకు గాను 1986లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. భార్గవ 100 కి పైగా జాతీయ మరియు అంతర్జాతీయ గౌరవాలు, పురస్కారాలను అందుకున్నారు. భార్గవ వేలాది ఉపన్యాసాలు ఇచ్చారు. 550 కి పైగా ప్రముఖ వ్యాసాలు, ఆరు పుస్తకాలు రాశారు. 125 కి పైగా శాస్త్రీయ పత్రాలను ప్రచురించారు. హైదరాబాదు లోని ఉప్పల్‌లోని ఐదు అంతస్తుల నివాసంలో ఒక అంతస్తును పరిశోధన శాలకు, మరో అంతస్తును లైబ్రరీకి కేటాయించారు. ఇటీవల వరకూ ఆయన అనేక ఫార్మా కంపెనీలకు సలహాదారుగా పని చేశారు. ఆయన సంభవన ట్రస్ట్, భోపాల్, మరియు ప్రాథమిక పరిశోధన, విద్య మరియు అభివృద్ధి సంఘం, న్యూఢిల్లీలో 2005 మరియు 2007 మధ్య నేషనల్ నాలెడ్జ్ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశ వ్యాప్తంగా అసహనం, దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని నిరసన వ్యక్తం చేస్తూ.. 2016లో పద్మభూషణ్ అవార్డును వెనక్కి ఇస్తున్నట్లు ప్రకటించారు. భారత ప్రభుత్వం విశ్వ విద్యాలయాలలో అకడమిక్ కోర్సులను ప్రవేశపెట్టాలని మరియు జ్యోతిషశాస్త్రంలో సైన్స్ డిగ్రీలను అందించాలని నిర్ణయించుకుంది. దీనిని వ్యతిరేకిస్తూ ఒక రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వ్రాతపూర్వక పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తోసిపుచ్చింది. జస్టిస్ సిన్హా ఈ మెరిట్‌లెస్ పిటిషన్‌ను కోర్టుకు తీసుకు వచ్చినందుకు ఎలాంటి శిక్షా ఖర్చులు విధించలేదు. భార్గవ కూడా సుప్రీం కోర్టులో సంబంధిత మంత్రిత్వ శాఖను ప్రజా ప్రయోజన వ్యాజ్యం ద్వారా సవాలు చేశారు. దీనిని భారత అత్యున్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చింది. పదవులు చేపట్టడానికి ఎప్పుడూ భయపడని, అధికారానికి ఎప్పుడూ తలవంచని, నచ్చని విషయాలను వ్యతిరేకించే వ్యక్తిత్వం ఉన్న పుష్ప మిత్ర భార్గవ ఆగస్టు 1, 2017 న హైదరాబాదులో మరణించారు.



# 420 కాంగ్రెస్ హామీలపై నిలదీయాలి




**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం..**
**కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**
**బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం..**

**బెల్లంపల్లి,జులై31(సూర్యరేఖ)** కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని...ప్రజలకు విషయాన్ని వివరిస్తూ వారిని చైతన్యపర్చి కాంగ్రెస్ నేతలను నిలదీసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు.బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, అధ్యక్షతన బెల్లంపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్యనాయకుల సమావేశానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ...కాంగ్రెస్ ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైన నేపథ్యంలో ఆ పార్టీపై ఎంతో వ్యతిరేకత వచ్చిందని..ఈ విషయాన్ని ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతూ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలు అవుతున్నా వాటి అమలు చేయటంలో విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్,ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన అనేక పథకాలను రేవంత్ ప్రభుత్వం నీరుగార్చి రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు..తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ కష్టకాలంలో ఉన్నా పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతీ ఒక్కరికీ రానున్న కాలంలో పార్టీ పరంగా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు



**నిజాంపేట,జూలై31(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు కార్యదర్శి నర్సింలు అన్నారు.గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మోరీల్లో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయిస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## మహంకాళీఅమ్మ,ఈదమ్మ ఆలయాలలో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు..




**ఉప్పల్,జూలై 31 (సూర్యరేఖ)**ఉప్పల్ లోని మహంకాళీఅమ్మ ఈదమ్మ ఆలయాలలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు.బోనాలను పురస్కరించుకొని గురువారం ఉదయమే అమ్మవార్లను రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మహంకాలమ్మ,ఈదమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,జూలై 31(సూర్యరేఖ)**బుద్ధభవన్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతపూర్ పెద్ద చెరువు,చిన్న చెరువు, కాప్రా,నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ చెరువు పటేల్ కుంట చెరువుల సుందరీకరణ పూడిక తీత గురించి చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే వచ్చి అన్ని చెరువులు చూసి పనులు ప్రారంభిస్తానని ఆయన తెలిపారు.శుక్రవారం రామంతపూర్ చెరువుకి వచ్చి పరిశీలిస్తానని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ గంధం నాగేశ్వర్ రావు బైరీ నవీన్ గౌడ్,నేమూరి మహేష్ గౌడ్ కాలేరు జై.నవీన్ ఇంద్రయ్య జెట్ట కిషోర్ భాషపల్లి నిరంజన్ చారి రాంరెడ్డి ఉపేందర్,కట్ట బుచ్చన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మానవ హక్కుల దినోత్సవ వేడుకలు




**రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలి..**

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై31(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని ఇమంపురా కమ్యూనిటీ హాల్ యందు నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ పర్యవేక్షణలో ఆసిఫనగర్ మండల్ రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆసిఫనగర్ తహసిల్దార్ వై.జ్యోతి హాజరై మాట్లాడుతూ...మానవ హక్కుల దినోత్సవాన్ని గూర్చి ప్రజలకు వివరింస్తూ,భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అర్హులైన వారందరికీ త్వరలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ మాట్లాలాడుతూ. తెలంగాణలో రాష్ట్ర ప్రభ్యుత్వం ఇప్పటి వరకు ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు.రేషన్ కార్డులు లేఖ ఎందరో ప్రజలు ఇబ్బందుల పాలు అవ్వుతున్నారని వాపోయారు.ఆసిఫనగర్ మండలంలో ఎస్సీ సర్టిఫికెట్ జారీ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని,ఈ సేవలో అప్లై చేసిన తర్వాత తాహసిల్దార్ నుండి టైం బౌండ్ లో సర్టిఫికెట్లు అందడం లేదని వాపోయారు.ఎస్సీలను ఏబిసిడి,లు విభజిస్తూ గవర్నమెంట్ జి ఓ జారీ చేసిందని కావున బొకస్ సర్టిఫికెట్,లు జారీ చేయొద్దని,తప్పనిసరిగా ఇంక్వైరి చేసి సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు.స్థానిక మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని,పెన్షన్ లు సకాలంలో అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూశాఖ,పౌరసరఫరాలశాఖ,పోలీస్ శాఖ అధికారులు,నవ భారత సంఘం ఉపాధ్యక్షులు జి.వినయ్ కుమార్,ప్ర.కార్యదర్శి వై.జస్వంత్ కుమార్ కోశాధికారి ఎం.మహేష్ బాబు ప్రతినిధులు సి.బాబు జి.మహేందర్ ఎమ్.ప్రేమ్ కుమార్, ఎం.నర్సింగ్ రావు,ఎం.మహేందర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ గ్రంథాలయాన్ని తరలించొద్దు..

**పునఃనిర్మాణం గావించి పాఠకులకు అందుబాటులోకి తేవాలి**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై31(సూర్యరేఖ)** లంగర్ హౌస్ గ్రంధాలయాన్నీ కార్వాన్ కు తరలించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారన్నా విషయం తెలుసుకున్న బస్తీ పెద్దలు,పురప్రముఖులు కృష్ణ యాదవ్,బీజేపి లంగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉదయ్ కుమార్,బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనా రెడ్డి,భారతీయ జనతా పార్టీ లంగర్ డివిజన్ అధ్యక్షులు డి.శ్రీకాంత్ రావు,ఆనంద్,అర్జున్,చంటి బాబు,సతీష్, శ్రవణ్,గోల్కొండ డివిజన్ అధ్యక్షులు గంప సతీష్ తదితరుల బృందంతో ఆందోళన వ్యక్తం చేస్తూ,నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో మన పూర్వీకులు అనేక పోరాటాల ఫలితంగా సాధించిన లంగర్ హౌస్ గ్రంథాలయాన్ని కార్వాన్ కు తరలించడానికి వ్యతిరేకిస్తున్నామని అన్నారు.లంగర్ హౌస్ గ్రంథాలయాన్ని తరలించొద్దని,పునఃనిర్మాణం గావించి పాఠకులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.అధికారులు చేస్తున్న సన్నాహాలు విరమించుకోవాలన్నారు.ఈ గ్రంథాలయం ఎందరికో స్ఫూర్తినిచ్చింది కాబట్టి ఈ గ్రంథాలయాన్ని ఎట్టి విధంగా లంగర్ హౌస్ నుంచి తరలించడానికి వీలు లేకుండా ఉండే విధంగా విన్నవించుకోవడానికి గ్రంథాలయం వద్దకు పెద్ద ఎత్తున ఆందోళన చేసి, గ్రంథాలయాన్ని రక్షించుకుందాం అని పిలుపునిచ్చారు.

## నేడు సదాశివనగర్ లో రక్తదాన శిబిరం..

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



**కామారెడ్డి,జూలై 31(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి శాసనసభ సభ్యులు మదన్మోహన్ రావ్ జన్మదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో సదాశివనగర్ మండల కేంద్రంలోని వైశ్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రక్తదాన శిబిరాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరంలో రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు పిలుపునిచ్చారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్తనిల్వలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

## ఘనంగా మండల యూత్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు..




**నిజాంపేట,జూలై31(సూర్యరేఖ)** మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు జన్మదిన వేడుకలను గురువారం బీ ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంతారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ. మండలంలో చురుకైన నాయకుడుగా బీఆర్ఎస్ పార్టీకి ఎన్నో సేవలు అందిస్తున్న మావురం రాజు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుంట సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి,బిఆర్ఎస్వి రాష్ట ఉపాధ్యక్షుడు పడాల సతీష్ ఏడుపాయల మాజీ చైర్మన్ బాలగౌడ్,కూర్తివాడ మాజీ సర్పంచ్ శ్రీను సంగు స్వామి,రెడ్డి శెట్టి రవీందర్,బిఆర్ఎస్వి మెదక్ జిల్లా నాయకులు గంజి నవీన్,కనక రాజు,గోపీ సాయి పంపరి నగేష్ సూరమల్లేశం వంశీ శివ మహేష్,వినయ్,సుభాష్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మ,ఈదమ్మ ఆలయాలలో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు





**ఉప్పల్,జూలై 31(సూర్యరేఖ)** మహంకాళి అమ్మవారి బోనాల పండుగను పురస్కరించుకొని ఉప్పల్ లోని మహంకాళి అమ్మ, ఈదమ్మ ఆలయాల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లే విధంగా అమ్మవారి కరుణాకటాక్షాలు ఉప్పల్ ప్రజలపై ఉండేవిధంగా అమ్మవారి ఎల్లప్పుడూ ఉప్పల్ ప్రజలను కాపాడాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ని శాలువాతో సత్కరించి,అర్చకులు వారిని ఆశీర్వదిస్తూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి కోకొండ జగన్, రామాంజనేయులు,ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్,బంటి గౌడ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి..



**నిజాంపేట,జూలై31(సూర్యరేఖ)** మండలం చల్మెడ గ్రామ తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల బాల్ రెడ్డి మంజుల,ల కుమార్తె నిఖిత నిశ్చితార్థానికి గురువారం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్,సొసైటీ చైర్మన్ బాజా చంద్రం,మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,బిజ్జ సంపత్,బిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,బజార్ చిన్న తిరుమలగౌడ్ పన్యాల వెంకటరెడ్డి నాయిని మహేష్ లక్ష్మణ్ ఆకుల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సైకు మర్యాదపూర్వక కలిసిన ఆటో యూనియన్ నాయకులు




**బెల్లంపల్లి,జులై31(సూర్యరేఖ)** బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు నూతనగా వచ్చిన ఎస్సైని బెల్లంపల్లి ఆటో యూనియన్ మంచిర్యాల జిల్లా జెఎసి ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఎస్సై మాట్లాడుతూ. సిపి డీఎస్పీ ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లు యూనిఫామ్,లైసెన్స తోపాటు ఆటోకు సంబంధించిన అన్ని పత్రాలు దగ్గర ఉంచుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె ముక్తార్,బెల్లంపల్లి పట్టణ ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చింతల సాయి వినయ్,గౌస్,అశోక్,రాకేష్ పాల్గొన్నారు.

## 4ఎ.ఎం.హైదరాబాద్ బిర్యాని హొటల్ ని ప్రారంభించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,జూలై 31(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ రామంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ దగ్గర హైదరాబాద్ 4 ఏ.ఎం బిర్యాని సెంటర్ ని ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ప్రారంభించారు.గురువారం జరిగిన హైదరాబాద్ ఫోర్ ఎ.ఎం బిర్యాని సెంటర్ ప్రారంభోత్సవానికి అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత ఉపాధి రంగాలలో ఇలాగే రాణించాలని,ముందుకు కొనసాగాలని అరుణ్ పటేల్ సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్ పవన్ యాదవ్,ఇందిరమ్మ కమిటీ మెంబెర్ ఆకుల సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాషా,సచిన్ యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్ర ..**
**ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల మిత్రకృష్ణ**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 31(సూర్యరేఖ)** తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా పరిగిలో చేపట్టనున్న జనహిత పాదయాత్ర సందర్భంగా చిలుకూరు బాలాజీ ఆలయంలో స్వామివారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి ఆయనతో పటు పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిత్ర మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లా పరిగిలో జనహిత" పాదయాత్రలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ పాదయాత్రలో పాల్గొంటారని,పరిగి నుంచి ఖానాపూర్ వరకు పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ పాదయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం జరుగుతోందని మిత్ర కృష్ణ తెలిపారు.

## మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జూలై 31(సూర్యరేఖ)**బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిదే....

- కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన...
- జిల్లా వైద్యాధికారి శ్రీరామ్...



**కొల్చారం,జులై31(సూర్య రేఖ):** ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత తీసుకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ వైద్య సిబ్బందికి సూచించారు.కొల్చారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు.ఓపి రిజిస్టర్ ల్యాబ్ ఇన్ పేషెంట్ వ్యాక్సిలేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు.విధుల్లో ఉన్న సిబ్బందిని హాజరును పరిశీలించారు.బీపీ షుగర్ రక్తపోటు తదితర నిర్ధారణ కోసం ఎన్ని రక్త పరీక్షలు జరుపుతున్నారు.వాటి ఫలితాన్ని ఎలా తెలియజేస్తున్నారని వైద్య సిబ్బందిని ప్రశ్నించారు.రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన వివరాలు పరిశీలించి పలు సూచనలు సిబ్బందికి తెలియచేశారు.పాము కాటు మందు ఇతర అన్ని రకాల అవసరతలు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి సూచించారు.వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ హరిప్రసాద్,వైద్య సిబ్బంది,శాంతి కుమార్,మదన్మోహన్,సరిత తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మీ హాస్పిటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్..



**ముస్తాబాద్,జూలై31(సూర్యరేఖ)**ముస్తాబాద్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపములో నూతనంగా స్థాపించిన వరలక్ష్మీ హాస్పిటల్ ను సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,ప్రభుత్వ విఫ్ అది శ్రీనివాస్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ బొప్పసాగర్ ను ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి లు అభినందించారు.ఈ సందర్భంగా వైద్యుడు బొప్ప సాగర్ మాట్లాడుతూ...పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా హాస్పిటల్ యాజమాన్యం పనిచేస్తుందని బొప్ప సాగర్ అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలములోని అన్ని పార్టీల నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు,పాల్గొన్నారు.

## కెప్టెన్ వీరరాజారెడ్డికి ఘనంగా నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు



**ఉప్పల్,జూలై31(సూర్యరేఖ)**దేశ సేవలో కెప్టెన్ వీరరాజారెడ్డి చేసిన అత్యున్నత త్యాగాన్ని స్మరించుకుంటూ హబ్సిగూడలోని ఆయన విగ్రహానికి రాజారెడ్డి కుటుంబ సభ్యులు,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రాంచందర్ రావు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి,హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి,వెంకట్ రావు,ఉప్పల్ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కెప్టెన్ వీరరాజారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.యువకులు దేశ సేవ చేసేందుకు ముందుకు రావాలని నాయకులు సూచించారు.

## శేష జీవితం పిల్ల పాపలతో సంతోషంగా ఉండాలి

**కమాన్ పూర్ :** శేష జీవితం పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలి అని సింగరేణి వివిధ కార్మిక సంఘాల నాయకులు అన్నారు. గురువారం ఆర్ జి త్రీ పరిధిలోని ఓసిపి1లో ఆపరేటర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఐఎన్టియుసి నాయకుడు వెంకటస్వామికి గనిలో ఘన వీడ్కోలు సన్మానం నిర్వహించారు.సింగరేణి ఆర్జి3 ఓసీ1 గనిలో సుదీర్ఘకాలం ఈపి ఆపరేటర్ గా పనిచేస్తూ 61వ సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉద్యోగ విరమణ పొందుతున్న ఐఎన్టీయూసీ గని పిట్ కార్యదర్శిగా కొనసాగుతున్న గునిగంటి వెంకటస్వామి దంపతులను ఐఎన్టియుసి, వివిధ కార్మిక యూనియన్ నాయకులు, తోటి ఉద్యోగులు, అధికారులు, తనతో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, తన గ్రామ ప్రముఖులు ఘనంగా సన్మానించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు ఆయనను సన్మానించి జ్ఞాపికలు, పూల బొకేలు, పూలదండలతో స్వీట్ అందజేసి శాలువాలు, టవాలులు కప్పి ఘనంగా సన్మాన సభ నిర్వహించారు. ఓసీ1 సైట్ ఆఫీస్ నందు యాజమాన్యం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో గని ప్రాజెక్ట్ అధికారి జంగిటి రాజశేఖర్, ఇన్చార్జి మేనేజర్ బైరి రమేష్, అధికారుల సంఘం ప్రతినిధి మధు, ఐఎన్టియుసి నాయకులు కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఆర్జి3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, నాయకులు జక్కుల దామోదర్, కొలిపాక సారయ్య, యం.ప్రభాకర్ రెడ్డి, శైలజ, కిషన్ నాయక్, మోతుకూరి సాంబయ్య, తోకల ప్రవీణ్ రెడ్డి, సతీష్, రాజన్న, రంగు దిలీప్, రఘు, తిరుమలేష్, ఆనంద్, జక్కుల చంద్రయ్య, రవికుమార్, జంజర్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి పైప్ లైన్లు..గుంతలు పూడ్చడం మరిచారు..ఇబ్బంది పడుతున్న జనం

**మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు**

**ఉప్పల్,జూలై 31(సూర్యరేఖ)** జలమండలి అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది.కాంట్రాక్టర్లపై అధికారుల ఆజమాయిసి కొరవడంతో ఇష్టానుసారంగా పనులు చేసి వదిలిపెట్టేశారు.దీంతో మల్లాపూర్ డివిజన్ భవానినగర్ కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జలమండలి అధికారులు మూడు మాసాల క్రితం భవానినగర్ లో మంచినీటి నూతన పైప్ లైన్ లు వేశారు.పైప్ లైన్లు వేయడానికి తవ్విన రోడ్లలో వాటిని నామమాత్రంగా పూడ్చడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మట్టితో పూడ్చి వదిలివేయడం వల్ల అవి కుంగిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న దని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. భవానినగర్ లో పైప్ లైన్ ల కోసం వేసిన గుంతలను పూడ్చాలని మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. తవ్విన గుంతల్లో దిగిపోతూ





పెద్దపెద్ద వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయని ఆరోపించారు.ముఖ్యంగా భవానినగర్ ప్రధాన ప్రధాన రహదారిపై పైప్ లైన్ వేసి మట్టితో పూడ్చడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.మూడు మాసాలుగా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లిన లేనిపోని సమాధానాలు చెప్తున్నారు కానీ సమస్యను పరిష్కరించడం లేదని మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ పైప్ లైన్ పనులు చేసింది ఓఆర్ఆర్ చెందిన కాంట్రాక్టర్ పని అని తామేమి చేయమని జలమండలి అధికారులు పేర్కొనడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# శ్రీమహంకాళి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు





## రామచంద్రరావును సత్కరించిన బిజెపి నేత మేకల దయాసాగర్ రెడ్డి

**ఉప్పల్,జూలై 31(సూర్యరేఖ)** ఉప్పల్ పట్టణంలో జరుగుచున్న మహంకాళి అమ్మవారు,ఈదమ్మా అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ పట్టణంలో నెలకొని ఉన్న మహంకాళి అమ్మవారి దర్శనార్థం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మొదటిసారిగా ఉప్పల్ పట్టణానికి వచ్చి మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఉప్పల్ పట్టణంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో వెలుగొందాలని ఉప్పల్ పట్టణంలో ఉన్న భారతీయ జనతా పార్టీ పదాతి శ్రేణులకు సూచనలు చేస్తూ రాబోయే ఎన్నికలకు,రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తేవడానికి పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ పార్టీలో అందరూ కలిసికట్టు ఉంటూ భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకు సమయుత్తం కావాలని పిలుపునిచ్చారు. ఉప్పల్ కు మొదటిసారిగా వచ్చిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావును బిజెపి నాయకులు మేకల దయాసాగర్ రెడ్డి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మేకల దయాసాగర్ రెడ్డి,ఇతర స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించారు.

# నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్ ను సందర్శించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్,జూలై31(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లోని కమిటీ హాల్ అభివృద్ధి పనుల నిమిత్తం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,ఏ.ఈ.మౌనిక,నెహ్రూ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముత్తినేది జగదీష్ ,తో కలిసి కమిటీ హాల్‌ను సందర్శించారు.అవసరమైన అభివృద్ధి పనులపై ఏఈకి సూచనలు అందజేశారు.గత నెలలో కమిటీ హాల్ అభివృద్ధి కోసం రూ.15 లక్షల ప్రతిపాదనలు పంపించామని, మరో వారం రోజుల్లో అనుమతులు రాబోతున్నాయని కార్పొరేటర్ తెలిపారు. ముఖ్యంగా రెండో అంతస్తు వర్షాకాలంలో లీకేజీ సమస్యను, పెయింటింగ్,ఫ్లోర్ టైల్స్,క్రొత్త బోర్,ఖాళీ స్థలంలో రేకుల షెడ్ పనులకు అనుమతుల అవసరం ఉన్నదని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్,పత్రి శ్రీనివాస్, ప్రభాకర్ చారి కె.సత్తయ్య, కోశాధికారి సురేష్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


## కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే...

**కొల్చారం,జులై31(సూర్య రేఖ):** కౌడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సందర్శించారు. విద్యార్థులకు సరైన సదుపాయాలు అందుతున్నాయా లేదా అని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని హాస్టల్ వార్డెన్ కి ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పిల్లలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీం తీర్పు పార్టీ పిరాయింపు దారులకు చెంపపెట్టు..

**గున్నాల రంగారెడ్డి**



**నాంపల్లి,హైద్రాబాద్, జూలై31 (సూర్యరేఖ)** తెలంగాణకు చెందిన 10 ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కు ఆదేశాలు జారీ చేయడం గౌరవనీయులైన సుప్రీం కోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తోంది.బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజక వర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ...పార్టీ పిరాయింపు దారులకు సుప్రీం తీర్పు చెంపపెట్టని అన్నారు. ఈ దేశ ప్రజాస్వామ్య నిర్మాణం దురుద్దేశ పూరిత పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు సిజెఐకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.3 నెలల్లోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు నివ్వడం రాజకీయాల్లో మంచి పరిణామం అన్నారు.ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన జనహిత పాదయాత్రపై తీవ్ర విమర్శలు చేసారు.అది జనహిత పాదయాత్రనో,జనాలను మోసం చేసే పాదయాత్రనో వారికే తెలియాలన్నారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలని,డిక్లరేషన్లని ఇలా ఎన్ని హామీలు నెరవేర్చిందో శ్వేతపత్రం విడుదల చేసి అప్పుడు పాదయాత్రలు చేయాలని గున్నాల రంగా రెడ్డి డిమాండ్ చేశారు.

## రామాయంపేట అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

- టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు..
- దుర్గమ్మ బస్తీలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం..



**రామాయంపేట,జూలై31(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,పట్టణాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు అన్నారు.గురువారం పట్టణంలోని తొమ్మిదవ వార్డు దుర్గమ్మ బస్తీలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వం పట్టణ అభివృద్ధిని పట్టించుకోలేదని,ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక చొరవతో,పట్టణంలో మౌలిక వసతుల ఏర్పాటు వేగవంతం చేశామన్నారు.రాబోయే రెండు,మూడు నెలల్లో రామాయంపేటకు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవుని రాజు,తొంటవాలి యాదగిరి,భూమ రమేష్,దేవుని రంజిత్,ప్రముఖ జర్నలిస్టు బసన్నపల్లి మల్లేశం,స్థానికులు పుట్టి సాయిలు,మేకల స్వామి,దేవుని రమేష్,బుడ్డ కృష్ణ,అంతంపల్లి మల్లేశం,పల్లె మల్లేశంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ..



**రామాయంపేట,జూలై31(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అల్లాడి రేణుక ఖాళీ స్థలంలో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేమే యాదగిరి ఆధ్వర్యంలో గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు చేపట్టి ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందే దిశగా సద్వినియోగం చేసుకోవాలని,ఇలాంటి అవకాశం మరో మారు రాదన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సొంతింటి కల సకారం చేసుకోవడం చాలా అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆరవ వార్డు ఆఫీసర్ శంకర్,మున్సిపల్ అధికారులు రవీందర్ సైదయ్య శివరాజ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బీర ఆంజనేయులు మంగలి పవన్,అల్లాడి నారాయణ,మాసుల రాములు లబ్ధిదారులు అల్లాడి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు ఫిరాయింపులపై బీఆర్ఎస్ నిజస్వరూపం బయటపెట్టింది



షబ్బీర్ అలీ

**కామారెడ్డి,జూలై31(సూర్యరేఖ)** అధికార కాంగ్రెస్ కు విధేయత చూపిన 10 మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీస్ వెల్ఫేర్) మహ్మద్ అలీ షబ్బీర్ స్వాగతించారు.ఈ తీర్పు స్పీకర్,రాజ్యాంగ అధికారాన్ని స్పష్టంగా నిరూపించడమేనని బీఆర్ఎస్ ఒకప్పుడు దోపిడీ చేసిన అధికారాలను ఇప్పుడు ప్రశ్నిస్తున్న దాని ముఖంపై చెంపదెబ్బ అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మీడియాతో షబ్బీర్ అలీ మాట్లాడుతూ...ఈ తీర్పు మేము ఊహించిందే సుప్రీంకోర్టు స్పీకర్ అధికారాలను స్పష్టంగా సమర్థించింది అసెంబ్లీ న్యాయవ్యవస్థ రెండు వాటి స్వంత అధికార పరిధి కలిగిన స్వతంత్ర సంస్థలు అని పేర్కొంది.స్పీకర్ పాత్రను అణగదొక్కడానికి ప్రయత్నించిన కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.బీఆర్ఎస్ స్వచ్ఛంద ప్రమాణాలు ,రాజకీయ అవకాశవాదాన్ని ఆయన ఆరోపించారు.తన పాలనలో సామూహిక ఫిరాయింపులను రూపొందించి,పదే పదే ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ఇప్పుడు తన సొంత రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి రాజ్యాంగ నిబంధనల వెనుక దాక్కునేందుకు ప్రయత్నించడం విడ్డూరం” అని ఆయన అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తెలంగాణలో రాజకీయ ఫిరాయింపుల సంస్కృతిని ప్రోత్సహించారని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. దేశంలో మరే ఇతర నాయకుడు కేసీఆర్ లాగా ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని క్రమపద్ధతిలో బలహీనపరచలేదు.గత 10 సంవత్సరాలుగా, చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోకుండా కనీసం 43 మంది ఎన్నికైన ప్రతినిధుల ఫిరాయింపులకు ఆయన దోహదపడ్డారు అని అన్నారు.కేసీఆర్ నేతృత్వంలోని కాంగ్రెస్ ఎమ్మెల్సీల ఫిరాయింపు కారణంగా నేను శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా నా పదవిని కోల్పోయాను” అని ఆయన తెలిపారు. నిర్దిష్ట ఉదాహరణలను ఉటంకిస్తూ,తెలంగాణ ఏర్పడిన రోజు జూన్ 2, 2014న,ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు -ఇంద్రకరణ్ రెడ్డి,కోనేరు కోనప్ప - బీఆర్ఎస్ చేరినప్పుడు ఫిరాయింపుల ఆచారం ప్రారంభమైందని ఆయన గుర్తు చేశారు.తరువాత, టిడిపి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన పార్టీకి రాజీనామా చేయకుండా మంత్రిగా నియమితులయ్యారు టిడిపి ఎమ్మెల్యేగా ఉంటూ 14 నెలలకు పైగా ఆ పదవిలో కొనసాగారు,ఇది రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘన కాదని ప్రశ్నించారు.కెసిఆర్ మొదటి పదవీకాలంలో (2014-2018) 4 మంది ఎంపీలు,25 మంది ఎమ్మెల్యేలు,18 మంది ఎమ్మెల్సీల ఫిరాయింపును బీఆర్ఎస్ నిర్వహించింది.రెండవ పదవీకాలంలో (2018-2023) 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 2 టిడిపి ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి ఫిరాయించారు.“ఇవి ఒకేసారి జరిగిన సంఘటనలు కావు.అవి రెండు పదవీకాలాలలో రెండేళ్ల వ్యవధిలో జరిగాయి.ఫిరాయింపులను చట్టబద్ధం చేయడానికి ఉప ఎన్నికలను నివారించడానికి కెసిఆర్ స్పీకర్ కార్యాలయాన్ని ఉపయోగించారు” అని ఆయన ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగంలో ఇప్పటికే ఉన్న దానిని కోర్టు మరింత బలోపేతం చేసింది - అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం స్పీకర్‌కు ఉంది.స్పీకర్ అధికారాలను కోర్టు తగ్గించలేదని,కాలపరిమితితో కూడిన పద్ధతిలో త్వరిత చర్య తీసుకోవాలని ఆదేశించిందని ఆయన నొక్కిచెప్పారు.

**సందేశం స్పష్టంగా ఉంది..**

రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకూడదు లేదా స్తంభింపజేయకూడదు” అని ఆయన అన్నారు. స్పీకర్ అధికారాన్ని అప్రతిష్టపాలు చేయడానికి బీఆర్ఎస్ చేసిన ప్రయత్నం తిప్పికొట్టిందని షబ్బీర్ అలీ అన్నారు.ఈ తీర్పు బీఆర్ఎస్ యొక్క కపటత్వాన్ని బహిర్గతం చేయడమే కాకుండా రాజ్యాంగ ప్రక్రియలపై ప్రజల విశ్వాసాన్ని కూడా పునరుద్ధరించింది.ఒకప్పుడు ఫిరాయింపులను చట్టబద్ధం చేయడానికి స్పీకర్ కార్యాలయాన్ని ఉపయోగించిన కేసీఆర్ ఇప్పుడు అదే సంస్థను ప్రశ్నిస్తున్నారు.ఆ వైరుధ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది”అని ఆయన అన్నారు.

# శాంతిభద్రత నిలయంలో...కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ చేసిన సేవలు మరువలేనివి





జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

కొల్చారం ఎస్సై మొహమ్మద్ గౌస్ పదవి విరమణ

**కొల్చారం,జులై31(సూర్యరేఖ)**సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎసై మహ్మద్ గౌస్,ను జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.మొదటగా మహ్మద్ గౌస్,ను జిల్లా ఎస్పీ పూలమాల శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు.ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని,పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు.ఉమ్మడి మెదక్ జిల్లాలో 1983వ సంవత్సరంలో మహ్మద్ గౌస్ పోలీసు కానిస్టేబుల్‌గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 42 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించారు.మహ్మద్ గౌస్ 2014లో ఎసైగా ప్రమోషన్ పొందడం జరిగింది.ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు నిర్వహించడం జరిగింది. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవాలాంధించి ప్రజల మన్ననలను పొందారు. గురువారం ఎసైగా పదవి విరమణ పొందడం జరిగింది.శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఎస్సై మహమ్మద్ గౌస్ ను చివరగా జిల్లా ఎస్పీ మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ,ఎస్ మహేందర్ మరియు మెదక్ డిస్పి ప్రసన్న కుమార్,తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్,సైబర్ క్రైమ్ డిస్పి సుభాష్ చంద్ర బోస్,ఏఆర్ డిస్పి రంగా నాయక్,జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప్పల్ పోలీసుస్టేషన్ ను సందర్శించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

**బోనాల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచన**

**- సీసీ కెమెరాలను పరిశీలించిన సీపీ**



**ఉప్పల్,జూలై31(సూర్య రేఖ):**రాచకొండ సీపీ సుధీర్ బాబు ఉప్పల్ పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించారు.అనంతరం సీసీ కెమెరాలు పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు సూచనలు చేశారు.ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలో బోనాలు జరుగుతున్న సందర్భంగా ఏరియాలలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలని అధికారులను సూచించారు.

## జనహిత పాదయాత్రలో ప్రజల వద్దకు కాంగ్రెస్...

**- పాదయాత్రలో పాల్గొంటున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్...**

**- పాదయాత్రకు కొల్చారం మండల కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలి**

**- మల్లేశం గౌడ్..**



**కొల్చారం,జులై31(సూర్యరేఖ):** జనహిత పాదయాత్ర పేరుతో ప్రజల వద్దకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గంలో మొదలవుతుందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు.కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున స్వాగతం తెలపడానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ఆదేశాల మేరకు కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముఖ్య నాయకులు కార్యకర్తలు జోగిపేట సమీపంలోని సంగుపేట ఎక్స్ రోడ్ వద్దకు రావాలన్నారు.మధ్యాహ్నం 2 గంటల వరకు చేరుకొని అక్కడ జరిగే పాదయాత్రలో పాల్గొనాలని తెలిపారు.కొల్చారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ బిఐ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాలుపంచుకొని జనహిత పాదయాత్ర ప్రజల వద్ద కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ తెలియజేశారు.

## ఏరియాలో 62% బొగ్గు ఉత్పత్తి

**జీఎం దేవేందర్**



**మందమర్రి,జులై31(సూర్యరేఖ)**మందమర్రి ఏరియాలోని భూగర్భ ఉపరితల గనుల్లో జులై మాసానికి గాను నిర్దేశించిన లక్ష్యంలో 62 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు.జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేకే 5 గనిలో 100 శాతం బొగ్గు సాధించారని బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన కార్మికులను,సూపర్ వైజర్లను అధికారులను ఆయన అభినందించారు.భూగర్భ గనుల్లో ఉద్యోగుల గైర్హాజరు మూలంగా బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని అన్నారు.కార్మికుల హాజరు శాతం పెంచడంతోపాటు గనుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అన్ని యూనియన్ నాయకులతో కలిసి చర్చించనున్నట్లు తెలిపారు.ఉద్యోగులు,అధికారులు,యూనియన్ నాయకుల సహాయ సహకారాలతో భూగర్భ గనుల్లో 100 శాతం ఉత్పతి సాధించడానికి కృషి చేస్తున్నామని వివరించారు.ఉద్యోగుల గైర్హాజరు శాతాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ ఆసిఫ్,డివైపిఎం సందీప్, సీనియర్ పిఓ సత్యనారాయణ,సీనియర్ పిఓ శంకర్,మేనేజ్మెంట్ ట్రైపీ (ఐఈ) కే.శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ జి.శ్రావణ్ కుమార్ ఉద్యోగ విరమణ





**పరీక్షల నిర్వాహణలో ప్రత్యేక ముద్ర..**

**బహుజన బాంధవునిగా పేరు తెచ్చుకున్న శ్రావణ్ కుమార్**

**రాజేంద్రనగర్,జులై31(సూర్యరేఖ)** తన ఉద్యోగ జీవితంలో అందరి మన్ననలను పొందిన వ్యక్తిగా డాక్టర్ జి.శ్రావణ్ కుమార్ పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ కే.బీ ఈశ్వరీ,రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.గోవర్ధన్,లు అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాయంలో వివిధ హెూదాలలో పనిచేసిన డాక్టర్ జి.శ్రావణ్ కుమార్ గురువారం ఉద్యోగ విరమణ పొందారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల లో ఆయనకు ఉద్యోగ విరమణ సన్మాణ సభను నిర్వహించారు.సమావేశంలో పాల్గొన్న అద్యాపకులు,ఉద్యోగులు,విద్యారులు డాక్టర్ బి. విద్యాసాగర్ డాక్టర్ పవన్ చంద్రారెడ్డి సునీత డాక్టర్ రాజేశ్వర్ నాయక్,డాక్టర్ ఆకుల బేబీ,డాక్టర్ లతీఫ్, డాక్టర్ శ్రీనివాస్ కుమార్,డాక్టర్ సుధాకర్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి,డాక్టర్ పద్మశ్రీ,డాక్టర్ జె.కమలాకర్ డాక్టర్ సల్లా సౌజన్య క్రిష్ణారెడ్డి డాక్టర్ త్రివేణి డాక్టర్ సంతోష్,డాక్టర్ హరిక్రిష్ణ వినయ్ రాజ్ కుమార్, శ్రీనివాస్,లు మాట్లాడుతూ. ఆయన బహుజన బాంధవుడుగా నిలిచారని కొనియాడారు.తెలంగాణ ఉద్యమంలో డాక్టర్ శ్రావణ్ కుమార్ పాత్ర మరువలేనిదన్నారు. విద్యార్థులకు ఎంతో సహకారం అందించేవారని గుర్తు చేశారు.కౌన్సిలింగ్ సమయంలో రిజర్వేషన్ల అమలులో చాలా ఖచ్చితంగా ఉండి పనిచేసేవారన్నారు.డాక్టర్ జి.శ్రావణ్ కుమార్ శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఆయన సేవలను వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపయోగించుకుం టుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన డాక్టర్ జి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ...తన ఉద్యోగ జీవితంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే దివంగత నోముల నర్సింహ్మయ్య ఆశీస్సులు ఉన్నాయన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డాక్టర్ ఎస్.రఘువర్ధన్ రెడ్డి, డాక్టర్ కేవీఎస్ మీనా కుమారి ఎంతో సహాయ సహకారాలు అందజేశారన్నారు.

## ఘనంగా తూంకుంట సగం మంజుల,విజయకుమార్ ల కుమారుడు రాకేష్ పెళ్లి




**అందోల్,జులై31(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం తూంకుంట గ్రామం సగం మంజుల,విజయకుమార్ ఏకైక కుమారుడు రాకేష్,పెళ్లికుమార్తె నికిత వివాహం తుంకుంట చర్చిలో అంగరంగా వైభవంగా పాస్టర్ అబ్రహంరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా వివాహ వేడుకలు జరిగాయి.ఈ వివాహానికికుల సంఘం పెద్దలు,వివిధ గ్రామాలకుల బంధువులు సోదర సోదరీమణులు అభిమానులు స్నేహితులు భారీగా పాల్గొని ఆశీర్వదించారు.ఆ దేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా చూడాలని ఆశీర్వదించి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఇప్పపల్లి శ్రీనివాస్ మహీంద్రా జిమ్ కోచ్ లక్ష్మణ్, మామిడీగి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కామారెడ్డి,జులై31(సూర్య రేఖ) :** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు.గురువారం రూ.1.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి టేకుల చెరువు తండా వరకు రోడ్డు పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ రహదారి టేకుల చెరువు తండా వరకు గ్రామ ప్రజలకు మరింత వాహన సదుపాయాలను కల్పించనుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజల నిత్యజీవితాలను సౌకర్యవంతంగా మార్చే దిశగా మేము కట్టుబడి ఉన్నామ ని,ఈ రహదారి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడమే కాక,గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యేని అభినందించారు.

## మీరు చూపించిన అభిమానంతో జాతీయస్థాయి నాయకునిగా ఎదిగా షబ్బీర్ అలీ



**కామారెడ్డి,జులై31(సూర్య రేఖ)** మీరు చూపించిన ప్రేమ,అభిమానులతో నేను జాతీయస్థాయి నాయకునిగా ఎదిగానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు.గురువారం కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండలం మాచారెడ్డి గ్రామ ప్రజలు షబ్బీర్ అలీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.మాచారెడ్డి గ్రామ ప్రజలు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు,రూ.రెండు లక్షల రుణమాఫీ,రూ.500 లకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,డ్వాక్రా మహిళలకు రుణాలు అందిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీకి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మాచారెడ్డి మండలంలో పుట్టినందుకు తన పుట్టిన భూమి మాచారెడ్డి గ్రామాన్ని అభివృద్ధి చేసి కామారెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో ఉంచాలని మాచారెడ్డి ప్రజలు షబ్బీర్ అలీని కోరారు.కాంగ్రెస్ పార్టీకి,మీకు మా ప్రాణం ఉన్నంతవరకు అండగా నిలుస్తామని ముక్తకంఠంతో తెలిపారు.అనంతరం మాచారెడ్డి మండలం ప్రజలను ఉద్దేశించి షబ్బీర్ అలీ మాట్లాడారు. తప్పకుండా మాచారెడ్డి మండలాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.మీరు చూపించిన ప్రేమ అభిమానాలతో నేను జాతీయస్థాయి నాయకులు ఎదిగానని అన్నారు.మాచరెడ్డి గ్రామంలోని ప్రతి కుటుంబం నా కుటుంబంలాంటిదని,గ్రామంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా చూస్తానని అన్నారు.నియోజకవర్గం కూడా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధానం కార్యక్రమంలో పాల్గొన్న సునీతా రావు



**కామారెడ్డి,జులై31(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు హాజరయ్యారు. ముందుగా జిల్లా కేంద్రంలో ర్యాలీగా వెళ్లి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం డిసిసి కార్యాలయంలో కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆమె అన్నారు.కవిత డ్రామాలు ఆపాలని లిక్కర్ స్కంలో అడ్డగోలుగా దోచుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి,ఇప్పుడు తండ్రి అన్న హరీష్ రావు బీసీల జపం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో బ్లాక్ బూత్ మండల్ గ్రామ కమిటీలకు నూతన నియామక పత్రాలు ఆమె చేతుల మీదుగా ఇచ్చారు.అనంతరం పార్టీ బూత్ స్థాయి నుండి పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని,ఆమె కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మమ్మ,జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నేతలు లక్ష్మి స్వప్న రేఖ,సిహెచ్ వరుణ వసుంధర కవిత అంజలి సంతోషి సదానంద మహిళా అధ్యక్షురాలు బూత్ మండల్ గ్రామ పట్టణ కాంగ్రెస్ పార్టీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా దళిత అసోసియేషన్ ఫర్ రైట్స్ ఎంపవర్ మెంట్ రాష్ట్ర అధ్యక్షుడు కళ్లు సులోచన,కళ్లు గోపాల్, ల కూతురి వివాహం..

**పాల్గొని ఆశీర్వదించిన రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,జులై31(సూర్యరేఖ)** దళిత అసోసియేషన్ ఫర్ రైట్స్ ఎంపవర్ మెంట్ రాష్ట్ర అధ్యక్షుడు కళ్ళు సులోచన,కళ్ళు గోపాల్,ల పుత్రిక భావన,సాయి సందీప్,ల వివాహం రాజేంద్రనగర్ డైరీ ఫార్మ్ చౌరస్తా రాయల్ హయత్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ డి.యాదగిరి నందం వారి కుటుంబ సమేతంగా వధూవరులను ఆశీర్వదించారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలి

**రాజ్యాంగ నేతను ఎన్నడూ మరవలేము.**

**ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి.**



**శివంపేట,జులై31(సూర్య రేఖ)** బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశ సాధన కోసం అందరం కృషి చేయవలసిన అవసరం ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చెప్పారు.మెదక్ జిల్లా శివంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణను ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చేశారు.అనంతరం మండల తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షులు నీరుడి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..స్వర్గీయ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉన్నదని,ఆయన అడుగుజాడల్లో కూడా నడిచి ఆయన నియమాలను కూడా పాటించవలసిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ నేత బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎన్నటికీ కూడా గుర్తుండి పోతుందని గుర్తుండి పోతుందని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి అన్న విషయాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఎంతో గొప్ప విషయమని ఆమె గుర్తు చేశారు. రిజర్వేషన్లు ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్లు అంబేద్కర్ ఆశయ మేరకే ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మణ్ రెడ్డి చెప్పారు.దేశానికి దిశా నిర్దేశన చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.ఆయన చూపిన మార్గాన్ని మనము నడుచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,జిల్లా జడ్పీ మాజీ కోషన్స్ సభ్యులు ఎండి మన్సూర్,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దండు గల కిషన్ లు మాట్లాడుతూ..ఒక మంచి రచయిత భారతదేశానికి మార్గాన్ని చూపిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.ఆయన ఆశయ కోసం అందరం కృషిచేసి ఆయన మార్గాన్ని అనుసరించవలసిన అవసరం ఉందని వారు సూచించారు. భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన ప్రకారమే రిజర్వేషన్లు రాజ్యాంగం అమలు జరుగుతుందని వారు గుర్తు చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వారిలో మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,జెడ్పి మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మన్సూర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు డి కిషన్,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్,జిల్లా అధ్యక్షులు ఎం సుధాకర్ ప్రభుదాస్ బాలరాజు మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ఎన్ కృష్ణ,బిఆర్ఎస్ కృష్ణారావు సి.వీరేష్,ఎం మహేందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,రాజశేఖర్ గౌడ్,పవన్ గుప్తా,అక్కముల మైసయ్య యాదవ్,ఎస్ ప్రభాకర్ రెడ్డి,మైపాల్ రెడ్డి,వాకిటి బిక్షపతి రెడ్డి,కుంట లక్ష్మణ్,మైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి,మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్,మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,జెడ్పి మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మన్సూర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు డి కిషన్,రాష్ట్ర మైనార్టీ అంబేద్కర్ సంఘం విభాగ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ప్రభుదాస్ జిల్లా అధ్యక్షులు ఎం సుధాకర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణారావులు పత్రిక ప్రతినిధులను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షులు నీరుడి కృష్ణ కృష్ణారావువులు వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజశేఖర్ గౌడ్ కృష్ణారావు,సి వీరేశం,లక్ష్మయ్య,అక్క మూల మైసయ్య యాదవ్,పవన్ గుప్తా,మాజీ సర్పంచులు బాబురావు లక్ష్మయ్య సంఘాల నాయకులు అశోక్,షాదుల్లా,కానుకుంట బాబు సంజీవులు నీరుడి బాలరాజు,పోతరాజు బాలేష్,ఆయా గ్రామాలకు చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారత వరి పరిశోధన సంస్థలోని ముగ్గురు శాస్త్రవేత్తలకు ఘన వీడ్కోలు





## పదవీ విరమణ తర్వాత శేషజీవితం ఆయురారోగ్యాలతో గడపాలి.. ఉద్యోగ విరమణ తప్పనిసరి.. డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం





**రాజేంద్రనగర్,జులై31(సూర్యరేఖ)** భారత వరి పరిశోధన సంస్థలో ముగ్గురు ప్రధాన శాస్త్రవేత్తలు పదవీ విరమణ పొందారు.గత 30,35 సంవత్సరాలు వారు మంచి సేవలు అందించారు.డాక్టర్ ముత్తురామణ్ అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ శాస్త్రవేత్తగా 36 సంవత్సరాలు పని చేశారు. అలాగే డాక్టర్ సురేఖ 35 సంవత్సరాలు సేవలు అందించారు.ఈమె సాయిల్ సైన్స్ శాస్త్రవేత్తగా పని చేశారు.డాక్టర్ రఘువీర్ 30 సంవత్సరాల నుంచి ప్లాంట్ ఫిజియాలజి శాస్త్రవేత్తగా పని చేశారు.వీరు ముగ్గురు మిగతా శాస్త్రవేత్తలతో చక్కటి అనుబంధాన్ని కొనసా గించారు.పదవీ విరమణ చేసిన శాస్త్రవేత్తలు హృదయపూర్వక వీడ్కోలు పలికింది.వీరిని ఉద్దేశించి డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం శాస్త్రవేత్తలు టెక్నికల్ ఆఫీసర్‌లు మిగతా సిబ్బంది కొనియాడారు.ప్రతి ఉద్యోగి పదవీ విరమణ సమాజమే అని,పదవి విరమణ పొందిన వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ మేరకు అందరూ వారి గొప్పతనాన్ని ప్రశంసించారు. పదవి విరమణ పొందిన శాస్త్రవేత్తలను ఘనంగా సన్మానించి సత్కరించారు.

# ఎస్ పీఎం పవర్ టెలికాం పరిశ్రమ అరాచకం

కలుషితమవుతున్న నీరు..నేల..గాలి

పరిశ్రమ వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం..

దుర్వాసనతో సతమతమవుతున్న చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు..

రోగాల బారిన పడుతున్న స్థానికులు..

మృత్యువాత పడుతున్న పశుపక్షాదులు..

పట్టించుకోని కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు..

పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కరవు..

ఉన్నతాధికారులు దృష్టిసారించాలని రామంతపూర్ గ్రామస్తుల వేడుకోలు..







**మాసాయిపేట,జూలై31(సూర్యరేఖ)** మాసాయిపేట మండలంలో ప్రధాన సమస్యల్లో కాలుష్యం ముందు వరుసలో ఉంది.జల కాలుష్యం, వాయు కాలుష్యం ప్రజల ఆరోగ్యాన్ని కకావికలం చేస్తున్నాయి.జలమే ప్రకృతిలోని ప్రతి ప్రాణికి జీవనాధారం.మనం తాగే నీరు,పీల్చే గాలి,తినే ఆహారం పరిశుభ్రంగా లేకుంటే అనారోగ్యం తప్పదు. ఇవన్నీ అందరికీ తెలిసిన విషయాలే అయినా నీటిని స్వచ్ఛంగా ఉంచుకోవడం పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం పచ్చదనాన్ని సంరక్షించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో రకరకాల కాలుష్యాలు పెరిగి పోతూనే ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఆసియా లోనే పేరుగాంచిన పారిశ్రామిక వాడగా మెదక్ జిల్లా ముందు వరుసలో ఉంటుంది.కొన్ని పరిశ్రమలు వ్యర్థ జలాలను కాలువల ద్వారా స్థానికంగా ఉండే చెరువులు కుంటలలోకి తరలిస్తున్నారు.దీంతో స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతుండగా. పశుపక్షాదులు మృత్యువాత పడుతున్నాయి. ఆయా గ్రామాల ప్రజలు ఆరోగ్య పరంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలు పాటించని పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**మండలంలో విలయతాండవం చేస్తున్న కాలుష్య రక్కసి..**

మాసాయిపేట మండల పరిధిలో ఎక్కువ సంఖ్యలో రసాయన పరిశ్రమలు వెలిశాయి.ఈ పరిశ్రమల నుంచి విడుదలవుతున్న రసాయన వ్యర్థాలు విషవాయువులు వల్ల స్థానికంగా కాలుష్యానికి కారణ భూతమయ్యాయి. మాసాయిపేట మండల పరిధిలోని ప్రధాన పరిశ్రమలు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో ఇప్పటికే కాలుష్య రక్కసి విలయతాండవం చేస్తోంది. రసాయన పరిశ్రమల ఉత్పత్తులను పెంచుకుంటూ భారీ స్థాయిలో విషవాయువులను రసాయన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లోకే కాకుండా వాతావరణంలోకి విడుదల చేయడంతో పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కాలుష్య కాటుకు గురవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పలు పారిశ్రామిక వాడల సమీపంలోని గ్రామాల్లో నీరు,నేల,గాలి కాలుష్యం కాటుకు బలవుతున్నాయి.వీటిని నమ్ముకున్న ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావాన్ని కూడా చూపుతున్నాయి. నిత్యం రసాయన పరిశ్రమల్లో సాయంత్రం వేళల్లో భారీ స్థాయిలో విషవాయువులను వాతావరణంలోకి విడుదల చేస్తూ గాలి కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. భూమిపై వేసే వ్యర్థ రసాయనాలకు చెందిన సంచులను బారీ సంఖ్యలో వేయడంతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని పలువురు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.కావున ఇప్పటికైనా ఎస్ పి ఎం పరిశ్రమపై చర్యలు తీసుకోవాల్సిన పీసీబీ అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

## చిక్కిన చిరుత

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని నార్సింగి ప్రాంతాల్లో సంచరిస్తూ.. స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్న చిరుత ఎట్టకేలకు ఫారెస్ట్ అధికారుల చెతుకు చిక్కింది. గత కొన్ని రోజులగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫారెస్ట్ ట్రెక్ పార్కులో సంచరిస్తున్న ఒక చిరుత పులి. గత గురువారం స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ఒక అధికారి కంటపడింది. దీంతో భాయందోళనకు గురైన సదురు అధికారులు ఉన్నాధికారులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు గత వారం రోజులుగా చిరుత ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చిరుత సంచరిస్తున్న ప్రాంతాల్లో బోన్‌లను ఏర్పాటు చేసి దాన్ని పట్టుకునేందుకు చర్యలను ముమ్మరం చేశారు. అనుకున్న ప్రకారం ఎట్టకేలక్ బయటకు వచ్చిన చిరుత ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన బోన్‌లో చిక్కుకుంది. దీంతో అధికారులు అందరూ ఊపిరిపీల్చుకున్నారు. చిరుత పులిని బోన్‌లో అలానే తీసుకెళ్లి జూ పార్క్‌లో వదిలేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## 13 ఏళ్ల బాలికతో 40 ఏళ్ల వ్యక్తికి పెళ్లి మ్యారేజీని ఆపిన అధికారులు

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా నందిగామలో దారుణం చోటు చేసుకుంది. పేదరికం కారణంగా 13 ఏళ్ల బాలికకు ఆమె తల్లి 40 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి బలవంతంగా పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలనే ఆశతో ఆ బాలిక ధైర్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. పోలీసులు వెంటనే స్పందించి బాలిక తల్లి, వరుడు, మధ్యవర్తి, పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రస్తుతం బాలికను రెస్క్యూ హోమ్‌కు తరలించారు.ఆటపాటలతో, అల్లరితో గడిచిపోవాల్సిన వయసు. పుస్తకాల ప్రపంచంలో విహరిస్తూ.. ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కనాల్సిన సమయం. కానీ పేదరికం ఆ పసి జీవితాన్ని నరక కూపంలోకి నెట్టేసింది. ఒక తల్లి తన పేదరికాన్ని గెలిపించుకోవాలని.. 13 ఏళ్ల కూతురి కలను చెరిపేసి 40 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలన్న బలమైన ఆకాంక్షే ఆ బాలికకు ధైర్యం ఇచ్చి తన జీవితాన్ని తనే మార్చుకునేలా చేసింది. తన జీవితంపై పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నించిన వారందరినీ ఎదిరించి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. తల్లి బలవంతాన్ని, సమాజ కట్టుబాట్లను ధైర్యంగా ఎదిరించి తన చదువుకై పోరాటం చేసి నరకం నుంచి బయటపడింది.వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా నందిగామకు చెందిన ఒక మహిళకు భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరు పిల్లలను పోషించుకుంటోంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా.. ఆమె తన 8వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల కుమార్తెకు పెళ్లి చేయాలని నిశ్చయించుకుంది. ఈ క్రమంలో ఓ మధ్యవర్తి సాయంతో 40 ఏళ్ల వ్యక్తికి ఆస్తి ఉందని చెప్పి బాలికతో పెళ్లిని కుదిర్చారు. మే 28న బాలిక ఇష్టానికి వ్యతిరేకంగా ఓ దేవాలయంలో బలవంతంగా బాల్య వివాహం జరిపించారు.అయితే తనకు పెళ్లి ఇష్టం లేదని, చదువుకోవాలని ఉందని ఆ బాలిక తన మనసులో బాధను స్నేహితులకు చెప్పుకుంది. ధైర్యం చేసి తన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించి మొత్తం విషయాన్ని వివరించింది. బాలిక ఆవేదనను విన్న ప్రధానోపాధ్యాయుడు వెంటనే ఆమెను నందిగామ తహసీల్దార్ వద్దకు తీసుకెళ్లారు. తహసీల్దార్ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఫిర్యాదు ఆధారంగా.. పోలీసులు ఆమె తల్లి, బాలికను పెళ్లి చేసుకున్న చేవెళ్ల మండలం కందవాడకు చెందిన శ్రీనివాస్ గౌడ్, పెళ్లి కుదిర్చిన మధ్యవర్తి, వివాహం జరిపిన పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం 2006 కింద కేసు నమోదు చేశారు. అనంతరం బాలికను రక్షించి రెస్క్యూ హోమ్‌కు తరలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాలికను పెళ్లి చేసుకున్న శ్రీనివాస్ గౌడ్‌పై స్థానికులు మండిపడుతున్నారు. కూతురి వయస్సున్న అమ్మాయిని ఎలా పెళ్లి చేసుకున్నాడని ఫైరవుతున్నాయి. అతడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## సమతా మూర్తి మూడో వార్షికోత్సవం ప్రధానిని రావాలని ఆహ్వానం

**హైదరాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని త్రిదండి చిన్నజీయర్ స్వామి, మైహోమ్ గ్రూప్ చైర్మన్ డా.జూపల్లి రామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ రామురావు మర్యాదపూర్వకంగా కలిశారు. ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం 3 వార్షికోత్సవాల సందర్భంగా ఈ ఏడాది చివరలో నిర్వహించే ముగింపు వేడుకలకు విశిష్ట అతిథిగా రావాలని ఆహ్వానించారు.శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, మైహోమ్ గ్రూప్ చైర్మన్ డా.జూపల్లి రామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ రాముురావు ఇటీవల ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు.ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం 3 వార్షికోత్సవాల సందర్భంగా ఈ ఏడాది చివరలో నిర్వహించే ముగింపు వేడుకలకు విశిష్ట అతిథిగా రావాలని ప్రధానమంత్రిని ఆహ్వానించారు. ఇందుకు ప్రధానమంత్రి మోదీ సానుకూలంగా స్పందించారు.ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ ఉదయం డాక్టర్ రామేశ్వరరావ్, రాముురావుతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసిన చినజీయర్ స్వామి... హైదరాబాద్ ముచ్చింతల్‌లోని సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం విశేషాలను వివరించారు.సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం ప్రాంగణంలో ఉన్న 108 దివ్య దేశాలలో కొలువుతీరిన దేవతామూర్తులకు జరిగే నిత్య కైంకర్యాలను ప్రధానికి తెలియజేశారు. 45 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో జీయర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తోన్న నేత్ర విద్యాలయం, ఆయుర్వేద- హోమియో కళాశాల పురోగతి గురించి ప్రధాని ఆసక్తిగా తెలుసుకున్నారు. ఆధ్యాత్మిక, దైవిక కార్యక్రమాల ద్వారా సమాజంలో భక్తిభావాన్ని పెంపొందిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ ప్రధాని మోదీ ఈ సందర్భంగా మైహోమ్ గ్రూప్ చైర్మన్ డా. రామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ రాముురావును అభినందించారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక

### రహమత్నగర్ డివిజన్లో కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశం

**హైదరాబాద్ :** జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో రహమత్నగర్ డివిజన్లో బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నిర్వహించిన బూత్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ శ్రీ సీఎన్ రెడ్డి అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత మల్రెడ్డి రాంరెడ్డి హజరయ్యారు. రంగారెడ్డి మాట్లాడెఉతూ బూత్ స్థాయిలో కార్యకర్తల శక్తి మరియు సమన్వయం విజయానికి పెద్ద పీట. ప్రతి ఓటరుకు మన అభిప్రాయాలను చేరవెయ్యాలంటే, బూత్ కమిటీలే నేరుగా ప్రజలతో మమేకమయ్యే వేదికలు. ఈ ఎన్నికలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బూత్ కమిటీ సభ్యులు, యువ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే, ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించాలంటే ప్రణాళిక, సమిష్టి కృషి, మరియు పట్టుదల అవసరమని స్పష్టం చేశారు. ప్రతి బూత్పై ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి, ప్రతి ఇంటిని సంప్రదించాలనే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, తోకటి కిరణ్, కారుకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్‌లో మిట్సుభూషి షో రూమ్

**హైదరాబాద్ :** ఎల్బీనగర్ లో మిట్సుభిషి ఎలక్ట్రిక్ సరికొత్త బ్రాండ్ ఎయిర్ కండిషనర్ షో రూమ్ ను ప్రారంభించారు.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిసినెస్ ఆపేరేషన్స్ హెడ్ నోహిక హోసోకవ మరియు డిప్యూటీ హెడ్ నీరజ్ గుప్తా ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. తెలంగాణలో 14 మిట్ సుభిషి మెక్ కూలింగ్ ప్లానేట్స్ ఉన్నాయని దేశ వ్యాప్తంగా సుమారుగా 100 మెక్ కూలింగ్ ప్లానెట్స్ ఉన్నాయని నీరజ్ గుప్తా అన్నారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ ఎలక్ట్రిక్ బ్రాండ్ మిట్ సుభిషినే అని అన్నారు. అత్యాధునికమైన టెక్నాలజీతో మంచి క్వాలిటీ సర్వీస్ తో కూడిన ప్రొడక్ట్ మిట్ సుభిషి అని తెలిపారు.మన దేశంలో 14 సంవత్సరాల నుండి కస్టమర్ లకు నమ్మకమైన సేవలు అందిస్తున్నామన్నారు నీరజ్ గుప్తా..

## పోలీసు కస్టడికి డాక్టర్ నమ్రత

**సికింద్రాబాద్ :** సృష్టి కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత కు పోలీసు కస్టడీ కోసం సికింద్రాబాద్ సివిల్ కోర్టు అనుమతినిచ్చింది సికింద్రాబాద్ సివిల్ కోర్టు పదవ అదనపు చీఫ్ మెజిస్ట్రేట్ ఐదు రోజుల పోలీస్ కస్టడీ విధిస్తూ తీర్పు వెల్లడించారు.సృష్టి కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత కు 5 రోజుల కస్టడీ విధింపులో కీలక విషయాలు బయటకి రానున్నాయి.

# బిజినెస్

# ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసు వచ్చిందా?

## మగువలకు ఉపశమనం..

## భారీగా తగ్గిన వెండి..?



ప్రస్తుతం వెండి ధర భారీగా తగ్గింది. అలాగే బంగారం కూడా తగ్గుముఖం పట్టింది. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు బంగారం ధరల పై ప్రభావం చూపుతున్నాయి. ఇక బంగారం, వెండి ధరల విషయంలో ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పడం కష్టమనే చెప్పాలి. దేశీయ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల నడుమ మన సూచీలు నష్టాల బాట పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్? ఎఫెక్ట్‌కు రెండు రోజుల లాభాలు ఆవిరవుతున్నాయి. ట్రెడింగ్?లో 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 535 పాయింట్ల నష్టంతో 80,946 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 157 పాయింట్లు క్షీణించి 24,696 వద్ద ఉంది. అలాగే అంతర్జాతీయ మార్కెట్?లో కూడా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. ఇక వెండి ధర భారీగా తగ్గింది. కిలో సిల్వర్‌పై ఏకంగా 2000 రూపాయల వద్ద తగ్గింది. దేశీయంగా కిలో వెండి ధర రూ. 1 లక్ష 15 వేలు ఉండగా, హైదరాబాద్, కేరళ, చెన్నైలలో మాత్రం కిలో వెండి 1 లక్ష 25 వేల వద్ద ఉంది. ఇక బంగారం విషయానికొస్తే తులం బంగారంపై 450 రూపాయలు తగ్గి ప్రస్తుతం లక్ష రూపాయల వద్ద ఉంది. చాలా నగరాల్లో ఇదే ధరతో కొనసాగుతున్నాయి.

## ఇక ఆయుర్వేద రంగంలో ముఖేష్ అంబానీ



పురవేద ఉత్పత్తులు సాంప్రదాయకమైనవి కానీ ఆధునిక పద్ధతిలో తయారు చేస్తారు. ఈ బ్రాండ్‌లో చర్మ సంరక్షణ , జుట్టు సంరక్షణ, శరీర సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. కంపెనీ మొత్తం 50 కంటే ఎక్కువ ఉత్పత్తులతో ప్రారంభమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఇప్పుడు ఆయుర్వేదంలోకి అడుగుపెట్టారు. రిలయన్స్ రిటైల్-లింక్డ్ బ్యూటీ ప్లాట్‌ఫామ్ 'తిరా' కొత్త బ్యూటీ బ్రాండ్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ పేరు పురవేద. ఈ బ్రాండ్ ఆయుర్వేదం ఆధారంగా రూపొందించారు. పురవేద నాలుగు విభిన్న శ్రేణులతో ప్రారంభమైంది. కంపెనీ ఈ చర్య బాబా రాందేవ్ కంపెనీ పతంజలితో సహా అనేక ఆయుర్వేద కంపెనీలతో పోటీపడుతుంది. ఈ బ్రాండ్ ద్వారా, తిరా వినియోగదారులకు ఉత్తమ సౌందర్య ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. తిరా సహ వ్యవస్థాపకురాలు, %జజుూ% భక్తి మోడీ లాంచ్ సందర్భంగా మాట్లాడుతూ.. 'పురవేదను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఈ బ్రాండ్ భారతదేశ వారసత్వం, ఆవిష్కరణల మిశ్రమం. తిరాలో అందానికి అతీతంగా, స్వీయ సంరక్షణకు ప్రజలను ప్రేరేపించే బ్రాండ్‌లను ముందుకు తీసుకురావాలనుకుంటున్నాము. అని అన్నారు. పురవేద ఉత్పత్తులు సాంప్రదాయకమైనవి కానీ ఆధునిక పద్ధతిలో తయారు చేస్తారు. ఈ బ్రాండ్‌లో చర్మ సంరక్షణ , జుట్టు సంరక్షణ, శరీర సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. కంపెనీ మొత్తం 50 కంటే ఎక్కువ ఉత్పత్తులతో ప్రారంభమైంది. ఈ ఉత్పత్తులను నాలుగు వేర్వేరు శ్రేణులుగా విభజించారు. ఈ శ్రేణుల పేర్లు ధర, నియమం, సామ, ఉర్జా. వివిధ శ్రేణులలో వేర్వేరు పదార్థాలు ఉపయోగించారు. పురవేద ఉత్పత్తులను తిరా దుకాణాలు, తిరా వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు.




సాధారణ పొదుపు ఖాతాలో మీరు ఎంత డబ్బునైనా డిపాజిట్ చేయవచ్చు. అలాగే ఎంత డబ్బునైనా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇందులో డబ్బు డిపాజిట్ చేయడానికి లేదా విత్‌డ్రా చేయడానికి ఎటువంటి పరిమితి లేదు. చాలా సార్లు వ్యక్తులు తమ పొదుపు ఖాతా నుండి పరిమితికి మించి ఎక్కువ డబ్బును లావాదేవీలు చేయడాన్ని తప్పు చేస్తారు. ఈ పొరపాటు వల్ల అతని ఇంటికి ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసు వస్తుంది. చాలా సార్లు బ్యాంకులే ఖాతాలను బ్లాక్ చేస్తాయి. మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలనుకుంటే మీరు నియమాల గురించి తెలుసుకోవాలి. మీరు మీ ఖాతా నుండి రూ.10 లక్షల కంటే ఎక్కువ లావాదేవీలు జరిపి, ఈ సమాచారాన్ని మీ ఐటీఆర్‌లో ఆదాయపు పన్ను శాఖకు ఇవ్వకపోతే మీ ఇంటికి నోటీసు అందవచ్చు. ఇదొక్కటే కాదు క్రెడిట్ కార్డ్ బిల్లు రూ.లక్ష దాటినా నోటీసు వచ్చే అవకాశం ఉంది. మీరు నగదు ద్వారా తిరిగి చెల్లించినట్లయితే. మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు రూ.30 లక్షల కంటే ఎక్కువ నగదును డిపాజిట్ చేసినా, ఆ డబ్బు మూలం గురించి అడుగుతూ డిపార్ట్‌మెంట్ మీకు నోటీసు పంపుతుంది. ఆదాయపు పన్ను మీకు రెండు విధాలుగా నోటీసు పంపవచ్చు. ఒక పద్ధతి ఆఫ్‌లైన్, మరొకటి ఆన్‌లైన్. మీరు నోటీసును స్వీకరించిన తర్వాత మీరు నోటీసు సరైనదో కాదో జూూతో లేదా మీరే ధృవీకరించుకోవాలి. మీకు ఏ జరిమానా విధించారో రుజువు ఇవ్వనందున, అటువంటి సమాచారం ఏదైనా దానిలో ఉంటే మీరు మరోసారి ఐటీఆర్ ఫైల్ చేసి పూర్తి వివరాలను డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయవచ్చు. దీంతో ఆ శాఖ మీపై విధించిన పెనాల్టీని ఉపసంహరించుకుంటుంది. సాధారణ పొదుపు ఖాతాలో మీరు ఎంత డబ్బునైనా డిపాజిట్ చేయవచ్చు. అలాగే ఎంత డబ్బునైనా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇందులో డబ్బు డిపాజిట్ చేయడానికి లేదా విత్‌డ్రా చేయడానికి ఎటువంటి పరిమితి లేదు. అయితే బ్యాంకు శాఖను సందర్శించడం ద్వారా నగదు డిపాజిట్ చేయడానికి, నగదు ఉపసంహరించుకోవడానికి పరిమితి ఉంది. కానీ చెక్ లేదా ఆన్‌లైన్ ద్వారా మీరు మీ సేవింగ్స్ ఖాతాలో రూ.1 నుంచి వెయ్యి, లక్ష, కోటి, బిలియన్ లేదా ఎన్ని రూపాయలైనా డిపాజిట్ చేయవచ్చు. ఖాతాదారులు రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని బ్యాంకు నుండి విత్‌డ్రా చేస్తే బ్యాంకు కంపెనీలు ప్రతి సంవత్సరం పన్ను శాఖకు సమాధానం ఇవ్వాలి. పన్ను చట్టం ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు ఆ ఖాతాల గురించి సమాచారాన్ని అందించాలి. ఒక ఆర్థిక సంవత్సరంలో పన్ను చెల్లింపుదారుల ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఖాతాలలో రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్ల కోసం ఈ పరిమితి మొత్తంగా పరిగణిస్తారు. అయితే, సాధారణంగా పొదుపు ఖాతాలో డిపాజిట్లకు ఎటువంటి స్థిర పరిమితి ఉండదు. అనేక సార్లు బ్యాంకులు ఖాతాను బట్టి పరిమితిని పెంచడం లేదా తగ్గించడం ఉంటుంది. మీ సేవింగ్స్ ఖాతాలో నగదు డిపాజిట్ పరిమితి రూ.50,000 దాటితే మీరు మీ పాన్ కార్డ్ వివరాలను బ్యాంకుకు ఇవ్వాల్సి ఉంటుంది. షేర్లు, మ్యూచువల్ ఫండ్‌లు, డిబెంచర్లు, ఎఫ్‌డిలు, క్రెడిట్ కార్డ్ ఖర్చులు, రియల్ ఎస్టేట్‌లో లావాదేవీలు, విదేశీ కరెన్సీ కొనుగోలు మొదలైన వాటిలో పెట్టుబడుల ప్రయోజనాల కోసం నగదు డిపాజిట్లు, ఉపసంహరణలకు సంబంధించిన లావాదేవీలకు కూడా ఈ నియమం వర్తిస్తుంది.

# భార్యభర్తల కోసం బెస్ట్ పోస్టాఫీస్ స్కీమ్..!

పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం తక్కువ రిస్క్‌తో ఎక్కువ రాబడిని అందిస్తుంది. ప్రభుత్వ హామీతో కూడిన ఈ పథకంలో 5 సంవత్సరాల మెచ్యూరిటీ పీరియడ్ ఉంటుంది. కనీసం రూ.1000 పెట్టుబడితో ప్రారంభించవచ్చు. 80జ కింద పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది.మీరు ఎటువంటి రిస్క్ లేకుండా మీ డబ్బును పెంచుకోవాలనుకుంటే పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం బెస్ట్ ఆప్షన్. ఇది ప్రభుత్వ హామీ ఉన్న పథకం, ఇది 5 సంవత్సరాలలో మెచ్యూరిటీ పూర్తి అవుతుంది. మీకు పదవీ విరమణ డబ్బు, భూమి అమ్మకం ద్వారా వచ్చిన నిధులు లేదా పెద్ద మొత్తంలో డబ్బు ఉంటే దానిని చీూజలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి వడ్డీని పొందవచ్చు. దీనిలో రాబడి స్థిరంగా ఉంటుంది, మీ డబ్బు పూర్తిగా సురక్షితం. మీరు సమీపంలోని పోస్టాఫీసుకు వెళ్లి KYC, అవసరమైన పత్రాలను సమర్పించి ఈ ఖాతాను తెరవవచ్చు. ఈ పథకంలో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఒంటరిగా ఖాతా తెరవవచ్చు లేదా మీకు కావాలంటే, మీరు ఉమ్మడి ఖాతాను కూడా తెరవవచ్చు. దీనిలో గరిష్టంగా ముగ్గురు పెద్దలు చేరవచ్చు. 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు కూడా వారి స్వంత ఖాతాను తెరవవచ్చు. పిల్లవాడు చిన్నవాడైతే లేదా మానసిక అనారోగ్యంతో ఉంటే, అతని సంరక్షకుడు అతని పేరు మీద ఖాతాను తెరవవచ్చు. మీరు కుటుంబంలోని ఏ సభ్యుడిని అయినా నామినీగా చేయవచ్చు. ఈ పథకంలో మీకు కావలసినన్ని ఖాతాలను తెరవవచ్చు. కనీస పెట్టుబడి కేవలం రూ.1,000, గరిష్ట మొత్తానికి పరిమితి లేదు. మీకు కావలసినంత పెట్టుబడి పెట్టండి. దీనిలో చేసిన పెట్టుబడి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80జ కింద పన్ను మినహాయింపు పరిధిలోకి వస్తుంది. మీరు ఒక సంవత్సరంలో రూ.1.5 లక్షల వరకు పన్ను లేకుండా పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుతం ఈ పథకం సంవత్సరానికి 7.7 శాతం వడ్డీని ఇస్తుంది, ఇది కాంపౌండింగ్‌తో పెరుగుతూనే ఉంటుంది. వడ్డీ మొత్తం 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మాత్రమే అందుతుంది. మొదటి 4 సంవత్సరాల వడ్డీని తిరిగి పెట్టుబడి పెడతారు, దానిపై పన్ను మినహాయింపు లభిస్తుంది, కానీ 5వ సంవత్సరం వడ్డీపై పన్ను విధించబడుతుంది. అలాగే మీకు ఎప్పుడైనా డబ్బు అవసరమైతే మీరు మీ చీూజ ని బ్యాంకు లేదా చీదీఖీజ లో తాకట్టు పెట్టి రుణం తీసుకోవచ్చు. ఈ విధంగా మీరు మీ పొదుపును కోల్పోవాల్సిన అవసరం ఉండదు. అయితే పెట్టుబడిదారుడి మరణం లేదా కోర్టు ఉత్తర్వు వంటి కొన్ని పరిస్థితులలో తప్ప ఖాతాను 5 సంవత్సరాల ముందు మూసివేయలేరు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులైతే ఉమ్మడి ఖాతా తెరవడం ద్వారా మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. ఇద్దరూ కలిసి రూ.9 లక్షలు పెట్టుబడి పెడితే, 5 సంవత్సరాల తర్వాత మీకు దాదాపు రూ.13,04,130 లభిస్తుంది.



# రహానేపై వేటు.. కేకేఆర్ కెప్టెన్‌గా టీమిండియా ఓపెనర్!

# స్పోర్ట్స్



టీమిండియా స్టార్ బ్యాటర్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు కేఎల్ రాహుల్‌కు సంబంధించి ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతోంది. ఐపీఎల్-2026కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి ట్రేడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తుందన్నది ఆ వార్త సారాంశం. ఐపీఎల్-2025 మెగా వేలంలో ఈ కర్ణాటక ఆటగాడిని రూ.14 కోట్ల భారీ ధరకు ఢిల్లీ సొంతం చేసుకుంది. రాహుల్ తన ధరకు తగ్గ న్యాయం చేశాడు. గత సీజన్‌లో 13 మ్యాచ్‌లు ఆడి 539 పరుగులతో లీడింగ్ రన్‌స్కోరర్‌గా నిలిచాడు.

**కేకేఆర్ అట్టర్ ఫ్లాప్..**

అయితే ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ మాత్రం దారుణ ప్రదర్శన కనబరిచింది. అజింక్య రహానే సారథ్యంలోని కేకేఆర్ 14 మ్యాచ్‌లు ఆడి కేవలం ఐదింట మాత్రమే విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నైట్‌రైడర్స్ నిలిచింది. ఈ క్రమంలోనే రాహుల్‌ను ఎలాగైనా ట్రేడ్ చేసుకుని తమ జట్టు పగ్గాలను అప్పగించాలని కేకేఆర్ మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా కేకేఆర్ ప్రస్తుత జట్టులో భారత వికెట్ కీపర్ ఒక్కరు కూడా లేరు. జట్టులోని ఇద్దరు కీపర్లు(క్వింటన్ డికాక్, రహ్మానుల్లా గుర్బాజ్) విదేశాలకు చెందినవారే. అయినా వీరిద్దరూ తమ స్థాయికి తగ్గప్రదర్శన చేయడంలో విఫలమయ్యారు. అందుకే రాహుల్‌ను తీసుకుంటే కెప్టెన్‌గా, వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా ఉపయోగపడతాడని కేకేఆర్ యోచిస్తోంది. కానీ రాహుల్ వంటి అద్భుతమైన ఆటగాడిని ట్రేడ్ చేసుకునేందుకు ఢిల్లీ క్యాపిటల్స్ ఒప్పుకొంటుందో లేదో వేచి చూడాలి. మరోవైపు చంద్రకాంత్ పండిత్ కేకేఆర్ హెడ్‌కోచ్‌కు రాజీనామా చేశాడు. అతడి స్థానంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్‌ను ప్రధాన కోచ్‌గా నియమించేందుకు కేకేఆర్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ ఐపీఎల్-2026 మినీ వేలం ఈ ఏడాది డిసెంబర్‌లో జరిగే అవకాశముంది.

## 15వ సారి టాస్ ఓడిన టీమిండియా..

## 32,768 సార్లకు ఒకసారి ఇలా



ఓవల్: అంతర్జాతీయ మ్యాచుల్లో టీమిండియా వరుసగా 15వ సారి టాస్ ఓడింది. ఇవాళ ఓవల్‌లో ఇంగ్లండ్‌తో ప్రారంభమైన అయిదో టెస్టులోనూ శుభమన్ గిల్ టాస్ ఓడిపోయాడు. ఈ సిరీస్‌లో అయిదు మ్యాచుల్లోనూ అతను టాస్‌ను కోల్పోయాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి వరుసగా ఇండియా 15 టాస్‌లను ఓడింది. క్రికెట్ చరిత్రలో ఇదో కొత్త రికార్డు. ఓ జట్టు వరుసగా అన్ని సార్లు టాస్ ఓడిపోవడం ఇదే మొదటిసారి. 32,768 సార్లకు ఒకసారి ఇలా జరిగినట్లు విశ్లేషకులు అంచనా వేశారు. అంటే 0.003 శాతం ఇలా జరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. రోహిత్ శర్మ నుంచి కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన గిల్.. ఇంగ్లండ్ సిరీస్‌లో వరుసగా అయిదు టెస్టుల్లో టాస్ ఓడాడు. అంతకముందు అంతర్జాతీయ మ్యాచుల్లో ఇండియా రెండు టీ20, 8 వన్డేల్లోనూ టాస్‌ను కోల్పోయింది. అయితే 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఓ జట్టు అన్నింటిలో టాస్‌ను కోల్పోవడం ఇది 14వసారి. 2018లో ఇంగ్లండ్‌లో టూర్ చేసిన ఇండియా అన్ని మ్యాచుల్లో టాస్ ఓడింది. ఇవాళ ఓవల్‌లో ప్రారంభమైన టెస్టులో తాజా సమాచారం ప్రకారం ఇండియా 17 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 44 రన్స్ చేసింది.

# ఇంగ్లండ్‌తో ఐదో టెస్టు.. వాషింగ్టన్ సుందర్‌కు నో ఛాన్స్?

భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్టు లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా మరి కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం ఇండియన్ ప్లేయింగ్ ఎలెవన్‌ను భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా ఎంపిక చేశాడు. తన ఎంచుకున్న జట్టులో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు చోప్రా చోటు ఇవ్వలేదు. అతడి స్థానంలో కుల్దీప్ యాదవ్‌కు అతడు అవకాశమిచ్చాడు.

**టాప్ ఆర్డర్‌లో నో ఛేంజ్**

గత నాలుగు మ్యాచ్‌లనే భారత ఇన్నింగ్స్‌ను రాహుల్, యశస్వి జైశ్వాల్ ప్రారంభించాలి. మూడో స్థానంలో సాయిసుదర్శన్ బ్యాటింగ్ రావాలి. ఒకవేళ అతడు ఆడకపోతే కరుణ్ నాయర్‌కు అవకాశం దక్కుతుంది. నాలుగో స్థానంలో కెప్టెన్ గిల్ బ్యాటింగ్‌కు వస్తాడు. అందులో ఎటువంటి సందేహం లేదు. రిషబ్ పంత్ జట్టులో ఉండి ఉంటే ఐదో స్థానం కోసం ఎలాంటి టెన్షన్ ఉండేది కాదు. ఇప్పుడు అతడు స్థానంలో ధ్రువ్ జురెల్ వస్తాడు. జురెల్‌ను పంత్ ప్లేస్‌లో బ్యాటింగ్‌కు పంపి, ఆరేడు స్థానాల్లో వరుసగా జడేజా, సుందర్‌ను ఆడిస్తారో లేదా మార్పులు చేస్తారో వేచి చూడాలి.






**గెలవాల్సిందే..**

ఈ మ్యాచ్‌లో భారత్ గెలవకపోతే సిరీస్‌ను కోల్పోతుంది. ఈ టెస్టులో టీమిండియా గెలవాలంటే కచ్చితంగా 20 వికెట్లు పడగొట్టాల్సిందే. కాబట్టి బ్యాటింగ్ కంటే బౌలింగ్ డెప్త్‌ను పెంచుకుంటే బాగుంటుంది. అందుకోసం ఆల్‌రౌండర్లను జట్టులో తగ్గించాలి. వాషింగ్టన్ సుందర్ బదులుగా కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్‌ను ఆడించండి. జట్టులో నలుగురు సరైన బౌలర్లు ఉంటే చాలు. వారితో పాటు జడేజా ఐదో బౌలింగ్ ఆప్షన్‌గా ఉంటాడు అని తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు.

**ఐదో టెస్టుకు చోప్రా ఎంచుకున్న జట్టు**

కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్, సాయిసుదర్శన్, శుబ్‌మన్ గిల్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ఆకాష్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్





# ‘సైయారా’ సంచలనం.. 13 రోజుల్లో ‘ఛావా’ రికార్డు బద్దలు!

బాలీవుడ్‌తో పాటు ప్రస్తుతం ఇండియా అంతటా వినిపిస్తున్న పేరు సైయారా  చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా సంచలనాలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం రూ. 400 కోట్ల వసూళ్లను రాబట్టి విజయవంతంగా దూసుకెళుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును అందుకుంది. ఓవర్సీస్‌లో ఈ ఏడాది అత్యధిక వసూళ్ల సొంతం చేసుకున్న బాలీవుడ్ సినిమాగా రికార్డు నెలకొల్పిన ‘ఛావా’ సినిమా రికార్డును బీట్ చేసింది సైయారా. ఛావా సినిమా వరల్డ్ వైడ్‌గా రూ.91 కోట్లు వసూళ్లను రాబట్టి.. ఈ ఏడాది టాప్‌లో ఉండగా.. కేవలం 13 రోజుల్లోనే ఈ రికార్డును అధిగమించి రూ.94 కోట్లతో దూసుకుపోతుంది సైయారా. ఈ చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయిన్‌లుగా నటించారు.



# మీ అందరి ప్రేమ వల్లే ఈ విజయం

## కింగ్‌డమ్ సక్సెస్ మీట్‌లో విజయ్ దేవరకొండ

కింగ్‌డమ్ మూవీ నేడు థియేటర్స్ లో విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన కింగ్‌డమ్ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండతో పాటు భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ మలయాళ నటుడు వెంకటేష్ నటించారు. శ్రీకర స్టూడియో సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. జులై 31న గ్రాండ్ గా విడుదలైన ఈ సినిమాకు అన్ని ఏరియాల నుంచి పాజిటివ్ టాక్స్ వస్తున్నాయి. ఇప్పటికే సినిమా బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకోవడంతో చిత్రయూనిట్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రేక్షకుల దగ్గర నుంచి సినీసెలబ్రెటీలు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపిస్తున్నారు. సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ రావడంతో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. విజయ్ దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్ డమ్. ఈ సినిమా  జులై 31 న ప్రేక్షకుల ముందుకు వచ్చింది.  ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూసిన చిత్రం ఇది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మొదటి షో నుంచి కింగ్ డమ్ పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది.



# అరె ఎప్పుడురా ! రచ్చ మూవీలో నటించిన ఈ పాప.. ఇప్పుడు హీరోయిన్

టాలీవుడ్‌లో బాల నటీనటులుగా ఫిల్మ్ జర్నీ ప్రారంభించి.. తర్వాత హీరోలుగా, హీరోయిన్లుగా ఎదుగుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. తేజ సజ్జా, కావ్య కల్యాణ్ రామ్ వంటి వాళ్లు ఈ మార్పుకు బెస్ట్ ఎగ్జాంపుల్స్. ఇప్పుడు అదే లిస్ట్‌లోకి చేరింది మరో పేరు విశికా కోటా. విశికా 2012లో వచ్చిన రామ్ చరణ్ నటించిన ‘రచ్చ’ సినిమాలో బాల నటిగా నటించింది. ఈ సినిమాలో తాను చేసిన క్యారెక్టర్ ఎవరిదో తెలుసా? తమన్నా చిన్ననాటి పాత్ర! ఆ పాత్రలో అందర్నీ ఆకట్టుకున్న విశికా, ఇప్పుడు ఫుల్ లెంగ్త్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో అడుగులు వేస్తోంది. ఇప్పటికే ‘ఏందిరా ఈ పంచాయితీ’, ‘సగిలేటి కథ’ వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన విశికా, మరోవైపు కీలక పాత్రలతో కూడా తెరపై కనిపిస్తోంది. చిన్నతనంలో సినిమాల్లో నటించిన అనుభవం ఆమెకు ఇప్పుడు ఓ బలంగా మారింది. సన్ని డియోల్ నటించిన జాట్ అనే హిందీ సినిమాలోనూ మంచి పాత్ర పోషించింది. ఓదెల 2లోనూ విశికా కనిపించింది. ఓ ఇంటర్వ్యూలో విశికా మాట్లాడుతూ..“రచ్చ సినిమా టైమ్‌కి నేను చరణ్‌ను గానీ, తమన్నాను గానీ కలవలేను. వాళ్లు నా సీన్స్ షూట్ చేసే సమయంలో సెట్లో లేరు. అందుకే ఇప్పుడు వాళ్లు నన్ను చూస్తే.. గుర్తుపట్టే ఛాన్స్ కూడా ఉండదు” అని చెప్పారు. 1998 జూలై 19న హైదరాబాద్‌లో జన్మించిన విశికా, చదువు పూర్తి చేసిన తర్వాత నటన పట్ల ఆసక్తి పెరిగి ఫుల్‌టైమ్‌గా సినిమాల్లోకి వచ్చిందట. కేవలం గ్లామర్ పాత్రలకే కాకుండా, నటనకు స్కోప్ ఉన్న రోల్స్‌కి మొదటి ప్రాధాన్యం ఇస్తోంది. అయితే స్క్రీన్‌పై ఎంత బాగా కనిపించినా%ొ% సోషల్ మీడియా మీద మాత్రం మరింత స్టైలిష్‌గా, హాట్‌గా కనిపిస్తోంది ఈ బ్యూటీ. తరచూ గ్లామర్ ఫొటోషూట్లు పోస్ట్ చేస్తూ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను పెంచుకుంటోంది. ఈ తెలుగు అమ్మాయికి టాలెంట్ ఉన్నదని, మంచి అవకాశాలు రావాలని నెటిజన్లు కామెంట్స్‌తో సపోర్ట్ చేస్తున్నారు.




# మయసభ ట్రైలర్.. స్నేహితులు, రాజకీయ ప్రత్యర్థులుగా మారితే..

ప్రేక్షకులకు విభిన్నమైన కంటెంట్‌ను అందించడంలో ముందున్న ఓటీటీ ప్లాట్‌ఫామ్ సోనీ లివ్. ఇప్పుడు రాజకీయ థ్రిల్లర్ వెబ్‌సిరీస్ ‘మయ సభ’ ను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. “రైజ్ ఆఫ్ ది టైటాన్స్” అనేది ఈ సిరీస్ ట్యాగ్ లైన్. సీనియర్ దర్శకుడు దేవా కట్టా దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ ఆగస్టు 7 నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ వెబ్ సిరీస్‌కి నిర్మాతలుగా విజయ్ కృష్ణ లింగమనేని, శ్రీహర్ష వ్యవహరించగా, హిట్ మ్యాన్ – ప్రూడోస్ ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై తెరకెక్కింది. ముఖ్య పాత్రల్లో ఆది పినిశెట్టి, చైతన్య రావు, దివ్య దత్తా, సాయికుమార్, శత్రూ, శ్రీకాంత్ అయ్యంగార్, తన్య రామచంద్రన్, రవీంద్ర విజయ్ తదితరులు నటించారు. ఈ కథకు ప్రేరణగా ఏపీ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన నేతలు చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి మధ్య ఉన్న స్నేహం, అనంతరం వారిద్దరి మధ్య ఏర్పడిన రాజకీయ విరోధతను తీసుకున్నట్టు దేవా కట్టా తెలిపారు. అయితే ఇది పూర్తిగా కల్పితమైన కథేనని, కొన్ని సంఘటనలు మాత్రం కాల్పనికంగా మలిచామని ఆయన స్పష్టం చేశారు. ఒకే లక్ష్యంతో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఇద్దరు స్నేహితులు, తర్వాత దారి మార్చుకొని విడిపోయిన సందర్భాలను బలంగా చూపించనున్నట్టు చెప్పారు.తాజాగా విడుదలైన ట్రైలర్ పలు సంచలనాత్మక డైలాగ్‌లతో సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. ఇద్దరు స్నేహితులు రాజకీయ ప్రత్యర్థులుగా ఎలా మారారన్న పాయింట్‌తో ఈ వెబ్ సిరీస్‌ని రూపొందించారు. ట్రైలర్‌లోని సన్నివేశాలు, డైలాగ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. జీవితంలో ఏదో సాధించాలి, ప్రజలకు అండగా నిలబడాలనే లక్ష్యంతో రాజకీయాల్లో అడుగు పెట్టిన ఇద్దరు స్నేహితుల ప్రయాణం ఎలా సాగింది? కలిసి తిరిగిన వారు రాజకీయ గమనంలో ప్రత్యర్థులుగా మారడానికి కారణాలు ఏంటి? ఇద్దరి గొప్ప స్నేహితుల మధ్య ఉండే స్నేహం, మానసిక సంఘర్షణ.. పొలిటికల్ జర్నీలో వారు ఎదుర్కొన్న పరిస్థితులను భావోద్వేగంగా మయసభ వెబ్ సిరీస్‌లో ఆవిష్కరించనున్నట్టు తెలుస్తుంది.



# బాణామతి బ్యాక్‌డ్రాప్‌లో ‘చేతబడి’ సినిమా

శ్రీ శారద రమణా క్రియేషన్స్ బ్యానర్‌పై  నంద కిషోర్ నిర్మిస్తున్న సినిమా ‘చేతబడి’. కొత్త దర్శకుడు సూర్యాస్ ఈ మూవీని నిజజీవిత సంఘటనల ఆఘూరంగా తెరకెక్కించారు. తాజాగా లుక్ రిలీజ్ చేయడంతో పాటు చిత్ర విశేషాలని దర్శకుడు మీడియాతో పంచుకున్నాడు. చేతబడి.. 16వ శతాబ్దంలో మన దేశంలో పుట్టింది. రెండు దేశాలు కొట్టుకోవాలన్న రెండు దేశాలు కలవాలన్నా.. ఒక బలగం ఉండాలి. కానీ ఒక చెడు శక్తితో మనిషిని కలవకుండా అతన్ని చంపే విద్యే చేతబడి. అది ఎంత భయంకరంగా ఉంటుందో ఇప్పటికే చాలా సినిమాల్లో చూపించారు. ఇందులో చాలా విభిన్నంగా చూపిస్తున్నాం. మన శరీరంలో ప్రతిదానికి ఓ ప్రాణం ఉంటుంది. జుట్టుకు కూడా ఒక ప్రాణం ఉంటుంది. ఆ వెంట్రుకల ఆధారంగానే  ఈ సినిమా ఆధారపడి ఉంటుందని సూర్యాస్ తెలిపాడు. 1953 గిరిడ అనే గ్రామంలో యదార్థ సంఘటన ఆధారంగా చేసుకుని ఈ కథని సిద్ధం చేశారు. సీలేరు అనే గ్రామంలో 200 సంవత్సరాల క్రితం  వెదురు బొంగులు చాలా దట్టంగా ఉంటాయి. వర్షం పడినా అవి నెలలోకి దిగవు. అలాంటి మట్టిలో బతికున్న నల్లకోడిని పెట్టి అమావాస్య రోజు బాణామతి చేస్తే ఎలా ఉంటుంది అనేది ఇందులో చూపించబోతున్నామని దర్శకుడు సూర్యాస్ చెప్పుకొచ్చాడు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,